జెసికి వినతిపత్రం అందజేస్తున్న రామకృష్ణ, నాయకులు

మెడికల్ కళాశాల రావడం
అభివృద్ధి కాదా..?

- రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన
- పాలిటెక్నిక్ కళాశాల కొత్త భవనం ప్రారంభం

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

ఆదోనికి మెడికల్ కళాశాల రావడం అభివృద్ధి కాదా అని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ప్రశ్నించారు. ఆదోని మండలం విరుపాపురం గ్రామ శివారులో నాబార్డు నిధులు రూ.7.65 కోట్లతో నిర్మించిన నూతన ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను సోమవారం ప్రారంభించారు. కలెక్టర్ డాక్టర్ జి.సృజన, కర్నూలు ఎంపీ డాక్టర్ సంజీవ్ కుమార్, జడ్‌పి ఛైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి బుగ్గన మాట్లాడారు. 2009లో నాటి ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్ రెడ్డి హయాంలో పాలిటెక్నిక్ కళాశాలను మంజూరు చేసినట్లు తెలిపారు. ఇప్పుడు ఆయన తనయుడు జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పూర్తవడం, నేడు ప్రారంభించుకోవడం గొప్ప విషయమని చెప్పారు. కోట్లాది రూపాయలతో ప్రభుత్వ కళాశాలలు, పాఠశాలలు, ప్రభుత్వ భవనాల నిర్మించడం, వసతులు మెరుగుపరచడం వంటివి అభివృద్ధిలో భాగం కాదా అని ప్రశ్నించారు. మరుగుదొడ్లు, తాగునీళ్ల లేని పాఠశాలలు సహా మొత్తం 40 వేల పాఠశాలలను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దామని తెలిపారు. జిఐఎస్ సమ్మిట్ సాక్షిగా ఎంతో మంది పారిశ్రామికవేత్తలు రూ.లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టడానికి వచ్చామని ప్రకటించడం ప్రతిపక్షం చూడకపోయినా ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. పరిశ్రమలకు కావాల్సిన నైపుణ్యంతో యువత సన్నద్ధం కావడానికి, డిజైన్ చేయడానికి ఇంజినీరింగ్, తయారీ రంగంలో పాలిటెక్నిక్, మానవవనరులు ప్రధానంగా ఐటిఐలను ఆధునీకరిస్తున్నామని చెప్పారు. భవిష్యత్తులో పోటీపడే విధంగా ఎప్పటికప్పుడు కరికులమ్‌ను సిద్ధం చేస్తున్నామని, పాలిటెక్నిక్, ఇంజినీరింగ్ అనంతరం వెంటనే ఉపాధి అవకాశాలు పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఆదోని నియోజకవర్గ అభివృద్ధి కోసం డిఎంఎఫ్ నిధులు ఉపయోగించుకునే వీలు కల్పిస్తామన్నారు. చిన్నతనం నుంచి రాజకీయంలో ఉంటూ తన నియోజకవర్గం కోసం చురుగ్గా పని చేసే ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి అని, ప్రతిపక్షాలు, వారి అనుకూల మీడియా ద్వారా అవాస్తవాలను ప్రచారం చేస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్, సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్, తహశీల్దార్ వెంకటలక్ష్మి, ఎంపిడిఒ గీతావాణి, జడ్‌పిటిసి ఆనంద్, విరుపాపురం సర్పంచి ప్రహ్లాద్ యాదవ్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి

విద్యతోనే పురోగతి

- విద్యా కానుక విద్యార్థులకు వరం
- రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన

ఆదోని : విద్యతోనే పురోగతి సాధ్యమని, రాష్ట్రంలో ప్రాథమిక విద్యను బలోపేతం చేసే దిశగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రయోజిత పథకాలు అమలు చేస్తున్నారని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, ఎమ్మెల్యే వై.సాయి ప్రసాద్ రెడ్డి తెలిపారు. ఆదోని పట్టణంలోని మున్సిపల్ హైస్కూల్‌లో విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్లను పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున అధ్యక్షత వహించారు. అంతకుముందు మున్సిపల్ ఛైర్మన్ శాంత జ్యోతి ప్రజ్వలన చేశారు. మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి వారికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి బుగ్గన మాట్లాడారు. జగనన్న విద్యాకానుక విద్యార్థులకు, తల్లిదండ్రులకు వరమని తెలిపారు. తన చిన్నతనంలో కొత్త బట్టలు, షూస్ లేకపోవడం లోటుగా అనిపించేదని చెప్పారు. చిన్నతనంలో సహజంగా ఉండే సూక్ష్మమైన విషయాన్ని గుర్తించిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి లేదనే బాధ లేకుండా విద్యార్థులందరికీ సమానంగా అన్నీ ఉండాలనే జగనన్న విద్యాకానుక అందిస్తున్నారని తెలిపారు. నాడు-నేడు ద్వారా పాఠశాలల రూపురేఖలు మారాయన్నారు. కలెక్టర్ జి.సృజన, ఎంపీ సంజీవ్ కుమార్, జడ్‌పి ఛైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, ఎమ్మెల్సీ మధుసూదన్, మాట్లాడారు. మార్కెట్ యార్డు ఛైర్మన్ మజార్ అహ్మద్, వైస్ ఛైర్మన్ తిమ్మప్ప, మున్సిపల్ వైస్ ఛైర్మన్ నరసింహులు, సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డిఇఒ రంగారెడ్డి, ఎపిఒ శ్రీనివాసులు, ఎంఇఒ శివరాం, వైసిపి నాయకులు జయమనోజ్ రెడ్డి, వక్ఫ్ బోర్డు ఛైర్మన్ నియాజ్ అహ్మద్, మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్ మహబూబ్‌బాషా, జమీల్ షఫీ అహ్మద్, ఉపాధ్యాయులు నాగరాజ్, ప్రహ్లాద, రవి, సిఐలు విక్రమ్ సింహ, పార్థసారథి, ఎస్ఐ చంద్ర ఉన్నారు.

విద్యార్థులతో మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి

నకిలీ విత్తనాలను అరికట్టాలి

- జెసికి రైతు సంఘం వినతి

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

జిల్లాలో నకిలీ విత్తనాలు అరికట్టాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామకృష్ణ డిమాండ్ చేశారు. సోమవారం జెసిని రామకృష్ణతో పాటు కర్నూలు, కల్లూరు, ఓర్వకల్లు మండలాల రైతు సంఘం నాయకులు జి ఆంజనేయులు, మృత్యుంజయ, శ్రీనివాస్ రెడ్డి, చంద్రబాబు నాయుడు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు నాగన్నలు కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఖరీఫ్‌లో అనేక మండలాల్లో రైతుల అవసరాన్ని ఆసరా చేసుకుని కొన్ని కంపెనీలు, ఫర్టిలైజర్ షాప్ యజమానులు కల్తీ, నాసిరకం పత్తి విత్తనాలు అమ్మడంతో వ్యవసాయ శాఖ బ్లాక్ లిస్టులో పెట్టిందన్నారు. కొన్ని కంపెనీలు విత్తనాలు సరఫరా చేయడంతో దిగుబడి రాక రైతులు కోట్లు పెట్టుబడి పెట్టి అప్పులతో కూడికపోయి తీవ్రంగా నష్టపోయారన్నారు. ప్రభుత్వమే పత్తి విత్తనాలు ఇతర అన్ని రకాల విత్తనాలు రైతు భరోసా కేంద్రాల ద్వారా సరఫరా చేసి రైతులు వ్యవసాయం చేసుకునే విధంగా భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అన్ని రకాల విత్తనాలు రైతు భరోసా కేంద్రాలను అందుబాటులో పెట్టకపోవడంతో ఫర్టిలైజర్ షాప్ యజమానులు కొన్ని కంపెనీలు అన్ని రకాల విత్తనాలు రైతులకు అమ్ముతున్నారన్నారు. యజమానులు అత్యధికంగా వచ్చిన విత్తనాలు వచ్చినట్లు లాట్లు మొత్తం శాంపిల్స్ నాణ్యత పరిశీలనకు తెలియకుండానే వచ్చినట్లు విక్రయాలు జరిపినట్లు రైతులు తెలిపారన్నారు. నాసిరకం విత్తనాలు ఇవ్వడంతో రైతులు పెట్టుబడులు పట్టి కోట్లాది రూపాయలు నష్టపోయినట్లు వారు పేర్కొన్నారు. పత్తి విత్తనాలు మరియు విత్త విత్తనాలు అన్నీ కూడా వచ్చిన ప్రతిలాట శాంపిల్స్ తీసి నాసిరకం మరియు మొలక శాతం పరిశీలన చేసిన తర్వాతనే రైతులకు అమ్మే విధంగా చర్యలు తీసుకోవాలన్యాయం. ఒరిజినల్ బిల్లులు ఇచ్చే విధంగా ఫర్టిలైజర్ షాపులకు ఆదేశాలు ఇచ్చి అమలుకు జిల్లా స్థాయిలో స్పెషల్ టీములు మండల వ్యవసాయ అధికారుల ప్రైవేట్‌గా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. శాంపిల్స్ తీయకుండా అమ్మిన ఫర్టిలైజర్ షాప్‌లో లైసెన్సులు రద్దుచేసి నాసిరకం కల్తీ విత్తనాలు అరికట్టాలన్నారు. రైతులకు గతంలో లాగా నష్టపోకుండా రైతుల ధైర్యంగా వ్యవసాయం చేసే విధంగా ప్రభుత్వమే నాణ్యమైన అన్ని రకాల విత్తనాలు ప్రభుత్వమే రైతు భరోసా కేంద్రాల ద్వారా అందించాలన్నారు. జెసి సానుకూలంగా స్పందిస్తూ చర్యలు తీసుకుంటామని, తప్పనిసరిగా నకిలీ విత్తనాలను అరికడతామని హామీ ఇచ్చారు.

క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలి : జెసి

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

స్పందనకు వచ్చే అర్జీలను క్షేత్రస్థాయిలో వెళ్లి పరిశీలించి వాటిని వెంటనే పరిష్కరించాలని జెసి నారపురెడ్డి మౌర్య సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో స్పందన నిర్వహించారు. జెసి నారపురెడ్డి మౌర్య, డిఆర్‌ఒ నాగేశ్వరరావు అర్జీలను స్వీకరించారు. జెసి మాట్లాడుతూ స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన ప్రతి దరఖాస్తును నాణ్యతతో గడువులోగా పరిష్కరించాలన్నారు. జగనన్నకు చెబుదాంకి సంబంధించి రీ ఓపెన్ అయిన వాటికి సరైన రీతిలో ఎండార్స్మెంట్లు ఇచ్చి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవడంతో పాటు రీ ఓపెన్ శాతాన్ని తగ్గించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి సమస్యను క్షేత్రస్థాయిలో పరిశీలించి గడువులోగా నాణ్యతతో పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

విచారణ చేపట్టి న్యాయం చేస్తాం

- ఎస్పీ కృష్ణ కాంత్

ప్రజాశక్తి - కర్నూలు క్రైమ్

విచారణ చేపట్టి చట్టపరంగా న్యాయం చేస్తామని ఎస్పీ జి.కృష్ణకాంత్ బాధితులకు భరోసా ఇచ్చారు. సోమవారం కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయంలో స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి పలు ఫిర్యాదులను స్వీకరించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్పందనకు 81 ఫిర్యాదులు అందాయి. అనంతరం ఆయన మాట్లాడారు. స్పందన ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై త్వరగా స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించారు. స్పందనకు వచ్చిన ఫిర్యాదులు ఇలా ఉన్నాయి... తమ కుమారునికి మిలటరీ ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి మోసం చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కోడుమూరు మండలం పులకుర్తి గ్రామానికి చెందిన కృష్ణ ఫిర్యాదు చేశారు. కర్నూలుకు చెందిన ఒక కళాశాల యాజమాన్యం ఇంటర్మీడియట్ సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని బనగానపల్లెకు చెందిన మధుకల్యాణ్ ఫిర్యాదు చేశారు. 500 క్వింటాళ్ల పత్తి కొనుగోలు చేసిన వ్యక్తి తమ గ్రామ రైతులకు డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని గూడూరు మండలం గుడిపాడు గ్రామానికి చెందిన రైతులు నాగేశ్వర రెడ్డి, నీలప్ప, వెంకటేశ్వర్లు ఫిర్యాదు చేశారు. బెంగళూరుకు చెందిన వ్యక్తి కారు అమ్ముతామని చెప్పి డబ్బులు తీసుకొని మోసం చేశాడని కోడుమూరుకు చెందిన జానీ ఫిర్యాదు చేశారు. తమ స్థలాన్ని కబ్జా చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని జొహరాపురానికి చెందిన రంగారెడ్డి ఫిర్యాదు చేశారు. పొలం, స్థలాలు ఇవ్వకుండా తన భర్త అన్న ఇబ్బందులకు గురి చేస్తున్నారని హాలహర్వికి చెందిన సాయిబమ్మ ఫిర్యాదు చేశారు. స్పందనకు వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్టప్రకారం విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరగా పరిష్కరిస్తామని ఎస్పీ కృష్ణకాంత్ హామీ ఇచ్చారు. డీఎస్పీ శ్రీనివాసులు, లీగల్ అడ్వయిజర్ మల్లికార్జున రావు, సిఐలు పాల్గొన్నారు.

వినతులను స్వీకరిస్తున్న ఎస్పీ కృష్ణకాంత్

చిరు వ్యాపారుల బంకులను తొలగించరాదు

- అక్కడే వారికి దుకాణాలు నిర్మించి వారికి కేటాయించాలి
- జెసి, ఎమ్మెల్యే, మున్సిపల్ కమిషనర్‌కు సిఐటియు వినతి

ప్రజాశక్తి -కర్నూలు కార్పొరేషన్/కలెక్టరేట్

కర్నూలులో రోడ్డు పక్కల చిరు వ్యాపారుల బంకులను తొలగించరాదని సిఐటియు ఆధ్వర్యంలో జెసి, ఎమ్మెల్యే, మున్సిపల్ కమిషనర్‌కు సిఐటియు నాయకులు వినతిపత్రాలు సమర్పించారు. బిర్లా గేట్ బస్టాండ్ నుండి శంకర డిగ్రీ కాలేజ్ వరకు రోడ్ సైడ్ చిన్న వ్యాపారస్తుల బంకులు తొలగించరాదని తొలుత కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఆటో యూనియన్ నగర కార్యదర్శి బి.రాధాకృష్ణ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో సిఐటియు నగర అధ్యక్షులు ఆర్.నరసింహులు, నగర కార్యదర్శి సిహెచ్ సాయిబాబ, చిన్న వ్యాపారస్తుల సంఘం నగర కార్యదర్శి మహమ్మద్ రఫీ, సిపిఎం న్యూ సిటీ కార్యదర్శిటి.రాముడు, కె. సుధాకరప్ప , ఆటో యూనియన్ జిల్లా కార్యదర్శి కె. ప్రభాకర్ మాట్లాడుతూ బిర్లా గేట్ బస్టాండ్ నుండి శంకరస్ డిగ్రీ కాలేజ్ వరకు చిన్న చిన్న బంకులు వేసుకొని గత 30 సంవత్సరాలుగా వ్యాపారం చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్న వ్యాపారులను మున్సిపల్ అధికారులు దౌర్జన్యంగా నోటీస్ ఇవ్వకుండా బంకులు తొలగించటం చాలా దుర్మార్గమన్నారు. చదువుకున్న చదువుకు ఉద్యోగం రాక, ఏ పని దొరకక, చిన్న పెట్టుబడితో చిన్న బంకులు వేసుకొని వ్యాపారం చేసుకుంటూ పిల్లలను చదివించుకుంటూ, ఇంటి అద్దెలు చెల్లిస్తూ, వ్యాపారం కొరకు అప్పు తెచ్చుకున్న డబ్బులకు వడ్డీలు చెల్లిస్తూ, వ్యాపారం జరగని రోజున కుటుంబంలోని పిల్లలు పెద్దలు పస్తులు ఉంటూ వ్యాపారమే వృత్తిగా చేసుకుంటున్న వారి కడుపు కొట్టడం చాలా దుర్మార్గం అన్నారు. గత 30 సంవత్సరాలుగా అక్కడ బంకులు వేసుకొని జీవనం చేస్తున్న చిరు వ్యాపారులు తొలగించ కూడదని, వారు ఉన్న చోటనే మున్సిపల్ అధికారులు షాపులు నిర్మించి వారికి షాపులు కేటాయించి ఉపాధి చూపించాలని డిమాండ్ చేశారు. చిరు వ్యాపారులు ఐక్యంగా పోరాటానికి సిద్ధం కావాలని మీకు అండగా సిఐటియు చిన్న వ్యాపారస్తుల సంఘం అండగా ఉంటుందని వారు తెలిపారు. ధర్నా అనంతరం స్పందనలో జెసి నారపురెడ్డి మౌర్యకు వినతి పత్రము ఇచ్చారు. బంకులను తొలగించవద్దని మున్సిపల్ కమిషనర్‌కు ఆదేశాలు ఇస్తామని జెసి హామీ ఇచ్చారు. అనంతరం మున్సిపల్ ఆఫీసు గ్రీవెన్సులో కమిషనర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. కమిషనర్ స్పందించి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్‌ను కలిసి అదే అంశంపై వినతి పత్రం సమర్పించారు. చిరు వ్యాపారుల బంకులను తొలగించ వద్దని, సమస్యను పరిష్కరించాలని కమిషనర్‌కు ఆదేశాలిచ్చా రు. చిన్న వ్యాపారుల సంఘం న్యూసిటీ సహాయ కార్యదర్శి ఎస్ఎమ్‌డి గౌస్, నగర ఉపాధ్యక్షులు లక్ష్మయ్య, సభ్యులు మల్లి, ప్రసాద్, శ్రీను, చందు, శంకర్, ఆటోయూనియన్ నగర నాయకులు ఎస్.మాలిక్ బాషా పాల్గొన్నారు.

ధర్నా నిర్వహిస్తున్న నాయకులు



హబీబుల్లాను అభినందిస్తున్న కేశవరెడ్డి

సివిల్స్‌లో 189వ ర్యాంకర్
హబీబుల్లాకు కేశవరెడ్డి అభినందన

ప్రజాశక్తి - కర్నూలు

సివిల్స్‌లో 189వ ర్యాంకు సాధించిన హబీబుల్లాను కేశవరెడ్డి అభినందించారు. సోమవారం నగరంలోని వెంకటరమణ కాలనీలో ఉన్న కేశవరెడ్డి పాఠశాలలో పూర్వ విద్యార్థి ఎస్.హబీబుల్లాను సన్మానించారు. 2010లో కేశవరెడ్డిలో చదివిన హబీబుల్లా 2023 సివిల్స్‌లో 189వ ర్యాంకు సాధించడంతో హబీబుల్లాను సత్కరించారు. ఈ సందర్భంగా హబీబుల్లా మాట్లాడారు. తనకు నడక నేర్పింది తమ తల్లిదండ్రులైతే, చదువుతోపాటు అన్ని రంగాల్లోనూ జ్ఞానాన్ని అందించింది కేశవరెడ్డి పాఠశాల అని తెలిపారు. క్రమశిక్షణతో పాటు జీవితపు విలువలను నేర్పుతూ తన లక్ష్యసాధనకు మార్గాన్ని చూపించి తానీ స్థాయికి రావడానికి ముఖ్య కారణం కేశవరెడ్డి పాఠశాలలే అని చెప్పారు. ప్రతి విద్యార్థీ ఆత్మవిశ్వాసాన్ని నింపుకొని క్రమశిక్షణతో మెలుగుతూ లక్ష్యం వైపు ప్రయాణిస్తే తప్పకుండా విజయాలు సాధిస్తారని తెలిపారు. అనంతరం కేశవరెడ్డి పాఠశాలల వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్.కేశవరెడ్డి మాట్లాడారు. తమ పాఠశాలలు ప్రారంభించిన నాటి నుంచి నేటివరకు వేల మంది డాక్టర్లను, ఇంజినీర్లను, లాయర్లను, జడ్జిలను, వ్యాపారవేత్తలను అందించినట్లు తెలిపారు. అందుకు నిదర్శనమే నేడు హబీబుల్లా సివిల్స్‌లో 189వ ర్యాంకు అని చెప్పారు. ర్యాంకు సాధించి ఉత్తరాఖండ్‌లోని మసూరిలో ఐపిఎస్ ట్రైనింగ్ తీసుకోవడం తనకెంతో గర్వంగా ఉందని తెలిపారు. ప్రతి విద్యార్థి హబీబుల్లాను ఆదర్శంగా తీసుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని తెలిపారు.

సురక్షితంగా ఇంటికి చేరిన బాలిక

ప్రజాశక్తి -కోడుమూరు

మండలంలోని ప్యాలకుర్తి గ్రామానికి చెందిన సురబు అమూల్య సురక్షితంగా ఇంటికి చేరింది. అమూల్య అనే బాలిక ఈనెల 8న ఉదయం 10 గంటలకు ఇంటి నుంచి వెళ్లిపోయింది. బాలిక తల్లి సురబు ఉమాదేవి ఫిర్యాదు మేరకు కోడుమూరు పోలీసు స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదు చేశారు. తప్పిపోయిన బాలిక ఆచూకీని పశ్చిమగోదావరి జిల్లా తణుకులో కనిపెట్టి బాలిక తల్లిదండ్రులు ఉమాదేవి, హరికృష్ణకు అప్పగించారు. తల్లిదండ్రులు తిట్టారని బాలిక పారిపోయిందని పోలీసులు తెలిపారు. బాలికను పాఠశాలలో చేర్పించాలని, చదువును మధ్యలోనే ఆపకూడదని ఎస్ఐ శ్రీనివాసులు తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. బాలిక ఆచూకీ కనిపెట్టిన హెడ్ కానిస్టేబుల్ రమేష్ బాబును, ప్యాలకుర్తి మహిళా పోలీసులు లలిత, శ్వేత, వాలంటీరు రాజశేఖర్‌ను అభినందించారు.

బిజెపి ఎంపీపై కేసు నమోదు చేయాలి

- ఎంపీ సభ్యత్వం రద్దు చేయాలి
- ఎపి మహిళా సమాఖ్య

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

బిజెపి ఎంపీ బ్రిజ్ భూషణ్ చరణ్ సింగ్‌పై కేసు నమోదు చేసి, ఎంపీ సభ్యత్వం రద్దు చేయాలని ఎపి మహిళా సమాఖ్య నగర సమితి అధ్యక్షులు పి.శ్రావణి రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం నగర సమితి ఆధ్వర్యంలో అమ్మ హాస్పిటల్ నుంచి నంద్యాల చెక్‌పోస్ట్ వరకు మహిళలు ర్యాలీ నిర్వహించారు. అనంతరం బిజెపి ఎంపీ, మహిళా మల్లయోధుల సంఘం జాతీయ అధ్యక్షులు బ్రిజ్ భూషణ్ చరణ్ సింగ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. నగర అధ్యక్షులు పి.శ్రావణి రెడ్డి అధ్యక్షత వహించారు. జిల్లా సహాయ కార్యదర్శి జె.లలితమ్మ, నగర గౌరవ అధ్యక్షులు ప్రమీలమ్మ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ఢిల్లీ నగరంలో 40 రోజులుగా ఆందోళన చేస్తున్న మహిళలను అగౌరవ పరిచే విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని తెలిపారు. రెజ్లర్లుగా దేశానికి గౌరవం తెచ్చిన మహిళల ఆందోళన కేంద్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదని విమర్శించారు. మహిళలను లైంగికంగా వేధించిన బిజెపి ఎంపీని వెనకేసుకు రావడం దుర్మార్గమని తెలిపారు. తక్షణమే ఎంపీ సభ్యత్వాన్ని రద్దు చేసి క్రిమినల్ కేసు నమోదు చేసి బ్రిజ్ భూషణ్‌ను అరెస్టు చేసి జైల్లో పెట్టాలని డిమాండ్ చేశారు. మహిళా సమాఖ్య నాయకులు పావని, వరలక్ష్మి, నాగేశమ్మ, రేణుక, నవోదయ మహిళా సంఘం కార్యకర్తలు గౌతమి, ఎస్.మహేశ్వరి, ఓ.వరలక్ష్మి, జయలక్ష్మి, మల్లేశ్వరమ్మ పాల్గొన్నారు.

దిష్టిబొమ్మను దహనం చేస్తున్న మహిళా సమాఖ్య నాయకులు

వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెంచవద్దు

- ఎమ్మెల్యేకు పట్టణ పౌర సంక్షేమ సంఘం వినతి

ప్రజాశక్తి - కర్నూలు క్రైమ్

రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెంచవద్దని, ఇంటి పన్నులు పెరిగితే నగరాబివృద్ధికి ఆటంకమని పట్టణ పౌర సంక్షేమ సంఘం ప్రతినిధి బృందం ఎమ్మెల్యే ఎం.ఎ.హఫీజ్ ఖాన్‌కు వినతిపత్రం సమర్పించింది. సీనియర్ న్యాయవాది ఈ నాగేంద్రనాథ్, పట్టణ పౌర సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఇరిగినేని పుల్లారెడ్డి, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధి టి మద్దిలేటి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గతేడాది నుండి వివిధ రూపాల్లో భూములు, నిర్మాణాల మార్కెట్ విలువ పెంచినందున రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెంచిందని, ఇంటి పన్నులు, డ్రైనేజీ నీటి పన్ను లాంటి మున్సిపల్ పన్నులు పెరుగుతాయని నగరంలో లైబ్రరీలు అందుబాటులో లేకపోయినా లైబ్రరీలో పన్ను పేరుతో ఇంటి పన్నుల్లో కలిపి కోట్ల రూపాయలు వసూలు చేసి సంబంధిత శాఖకు జమ చేస్తున్నారని ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్ మాట్లాడుతూ పెరిగిన భూముల విలువ, రిజిస్ట్రేషన్ ఛార్జీల గురించి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. సంఘం నాయకులు ఏ వెంకటేశ్వర్లు, డి పార్వతయ్య, రాఘవేంద్ర ఉన్నారు.

సమస్యల పరిష్కారం కోసమే స్పందన

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

సమస్యలను త్వరగా పరిష్కరించేందుకే స్పందన నిర్వహిస్తున్నామని కమిషనర్ ఎ.భార్గవ్ తేజ తెలిపారు. సోమవారం కర్నూలు మున్సిపల్ హాలులో స్పందన నిర్వహించారు. తమ వీధిలో ఉన్న మెయిన్ నీటి పైపు లైనుకు మున్సిపల్ నీటి సరఫరా లేనందున ఇబ్బందికి గురవుతున్నామని బృందావన్ కాలనీకి చెందిన బాలరాజు, కాలనీవాసులు తెలిపారు. పరిష్కార చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రకాష్ నగర్, నేతాజీ సర్కిల్ వద్ద ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, అవి జరగకుండా వాహనాలు నెమ్మదిగా వెళ్లేందుకై స్పీడ్ బ్రేకర్ ను ఏర్పాటు చేయాలని ప్రకాష్ నగర్‌కి చెందిన రామస్వామి తెలిపారు. తమ వీధిలో సరైన రోడ్డు, మురుగు నీటి వ్యవస్థ లేనందున ఇబ్బంది పడుతున్నామని శాంతి నగర్‌కు చెందిన రఘునాథ రావు చెప్పారు. సమస్యకు పరిష్కారం చూపాలని కోరారు. తమ వీధిలో ఉన్న మురుగు నీటి కాలువ శిథిలావస్థలో ఉందని, వీలైనంత త్వరగా మరమ్మతులు చేపట్టాలని బుధవారపేటకు చెందిన హాజీ బాబా కోరారు. తమ వీధిలో రోడ్డు, కాలువలు లేక ఇబ్బందులు పడుతున్నామని మారుతి నగర్‌లో గల జుడీషియల్ ఎంప్లాయీస్ కాలనీకి చెందిన చాంద్ హుస్సేన్ తెలిపారు. ఎస్ఇ వేణుగోపాల్, ఇన్‌ఛార్జీ సిటీ ప్లానర్ మోహన్ కుమార్, ఎంహెచ్ఒ డాక్టర్ కె.విశ్వేశ్వర రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, శానిటరీ సూపర్‌వైజర్ నాగరాజు పాల్గొన్నారు.

వక్కెర వాగు ఎత్తు పెంచి, కొత్త బ్రిడ్జి నిర్మించాలి : జెసికి సిపిఎం వినతి

ప్రజాశక్తి-కర్నూల్ కలెక్టరేట్

కల్లూరులోని వక్కెర వాగు ఎత్తు పెంచి కొత్త బ్రిడ్జి నిర్మించాలని సిపిఎం డిమాండ్ చేసింది. సోమవారం జెసి ఎన్.మౌర్యను సిపిఎం ప్రతినిధి బృందం కలిసి వినతిపత్రం సమర్పించారు. సిపిఎం నగర కార్యదర్శి వర్గసభ్యులు కె సుధాకరప్ప, సిపిఎం కల్లూరు కార్యదర్శి జె.శ్రీనివాసులు మాట్లాడుతూ... కల్లూరు వక్కెర వాగు బ్రిడ్జి పురాతన కాలంలో నిర్మించారని, ప్రస్తుతం ఆ బ్రిడ్జి శిథిలావస్థకు చేరుకున్నదని తెలిపారు. ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితి ఉందన్నారు. రోజూ అనేక వాహనాలు ఆ బ్రిడ్జి ద్వారానే వెళ్లాల్సి వస్తుందన్నారు. వర్షాకాలం ప్రారంభం అవుతుందని చిన్నపాటి వర్షానికి బ్రిడ్జి పైన నీరు ప్రవహించి గంటల కొద్ది ట్రాఫిక్ స్తంభించి పోతుందన్నారు. ఈ బ్రిడ్జి పైననే ఎమ్మెల్యే కాటసాని మరియు కార్పొరేటర్లు వెళ్తున్న పట్టించుకోవడం లేదన్నారు. వెంటనే కొత్త బ్రిడ్జి నిర్మాణ పనులను చేపట్టాలని కోరారు. జెసి స్పందించి సమస్యను పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత ఆర్అండ్‌బి ఎస్ఇకు ఆదేశాలు జారి చేశారు.

జగనన్న విద్యా కానుక పంపిణీ

కిట్లను పంపిణీ చేస్తున్న సర్పంచి

ప్రజాశక్తి - కర్నూలు క్రైమ్

కర్నూలు మండలం గొందిపర్ల గ్రామంలోని వసంత నగర్ ఉన్నత పాఠశాల ప్రాథమిక పాఠశాలలో సోమవారం జగనన్న విద్యా కానుక కిట్ల పంపిణీని సర్పంచి బి.శ్రీనివాసులు ప్రారంభించారు. ప్రధానోపాధ్యాయులు సంపత్ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సర్పంచి మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్ పాలనలో విద్యా రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. నాడు-నేడుతో విద్యార్థులకు కావాల్సిన సౌకర్యాలన్నీ సమకూరుస్తున్నారని తెలిపారు. ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఆప్టా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రకాష్ రావు, రాష్ట్ర ఉపాధ్యాయ నాయకులు డాక్టర్ సుబ్బారాయుడు, ఉపాధ్యాయ సిబ్బంది మస్తాన్ వలీ, పుల్లన్న, లత, పద్మావతి, వెంకట రమణ గుప్త, దత్తాత్రేయ, ప్రసాద్, శ్రీనాథ్ పాల్గొన్నారు. **తుగ్గలి**, జొన్నగిరి, పెండేకల్ ఆర్ఎస్ తదితర పాఠశాలల్లో ఎంఇఒ రామ వెంకటేశ్వర్లు విద్యాకానుక కిట్లను పంపిణీ చేశారు. విద్యా కమిటీ ఛైర్మన్లు గుంత రాఘవేంద్ర, నాగరాజు, ప్రధానోపాధ్యాయులు ఉపేంద్ర, నరేంద్ర, విజయలక్ష్మి, సచివాలయ కన్వీనర్ తుగ్గలి మోహన్ రెడ్డి పాల్గొన్నారు. **సి బెళగల్** ప్రధానోపాధ్యాయులు కిశోర్ సమక్షంలో విద్యాకానుక పంపిణీ చేపట్టారు. బెళగల్ సర్పంచి పాండురంగన్న, ఉప సర్పంచి ఇబ్రహీం పాల్గొని మాట్లాడారు.

గ్రామాల అభివృద్ధి ధ్యేయం

- జడ్‌పి ఛైర్మన్ పాపిరెడ్డి

ప్రజాశక్తి - తుగ్గలి

గ్రామాల అభివృద్ధే వైసిపి ప్రభుత్వ ధ్యేయమని జడ్‌పి ఛైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి తెలిపారు. సోమవారం తుగ్గలి మండల పరిషత్ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే ఆయనను మళ్లీ ముఖ్యమంత్రిని చేస్తాయన్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా జగన్మోహన్ రెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలను అందిస్తున్నారని తెలిపారు. అందుకే ఎమ్మెల్యేలు గ్రామాల్లో 'గడపగడపకు మన ప్రభుత్వం'ను విజయవంతంగా చేపడుతున్నారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని నేరుగా ప్రజల దగ్గరికి వెళ్లిన ప్రభుత్వం వైసిపినేనని తెలిపారు. ప్రతి గ్రామంలో సిమెంట్ రోడ్లు, తాగునీటి సమస్య, తారు రోడ్లు వైసిపి హయాంలోనే వేసినట్లు చెప్పారు. 2024లో కాబోయే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని తెలిపారు.

జిల్లాలో ప్రారంభమైన పాఠశాలలు

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

జిల్లాలో సోమవారం నుంచి పాఠశాలలు ప్రారంభమయ్యాయి. జిల్లా వ్యాప్తంగా మొదటి రోజు కేవలం 44 శాతం హాజరు నమోదయింది. జిల్లాలో 3,79,729 మంది విద్యార్థులకు గాను కేవలం 1,13,958 మంది విద్యార్థులు పాఠశాలలకు హాజరయ్యారు. జిల్లావ్యాప్తంగా మధ్యాహ్న భోజన పథకం కింద 71,051 మంది విద్యార్థులు మాత్రమే మధ్యాహ్న భోజనం తీసుకున్నట్లు విద్యాశాఖ అధికారులు వెల్లడించారు. అలాగే జగనన్న విద్యా కానుక కిట్ల పంపిణీని చేపట్టారు.

నూతన ఆర్ఐగా మస్తాన్ బాధ్యతలు

ప్రజాశక్తి- వెల్దుర్తి

మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా మస్తాన్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల్లో మేరకు సాధారణ బదిలీల్లో భాగంగా వెల్దుర్తికి వచ్చానన్నారు. ఇక్కడ పనిచేస్తున్న అబ్దుల్ కలాం కర్నూలు కలెక్టరేట్‌కు బదిలీ అయ్యారు. బదిలీ అయిన ఆర్ఐ అబ్దుల్ కలాంకు కార్యాలయ సిబ్బంది సన్మాన కార్యక్రమం నిర్వహించారు.

వారంలోపు పనులు పూర్తి

- 259 స్కూళ్లలో 2,032 డిజిటల్ బోర్డులు

- బెల్టు, నోట్ బుక్స్ మినహా పూర్తి స్థాయిలో జెవికె కిట్ - డిఇఒ డాక్టర్ రంగారెడ్డి

ప్రజాశక్తి - ఆదోని

జిల్లాలో నాడు-నేడు రెండో విడత కింద ఎంపికైన పాఠశాలలో అదనపు గదులు, ప్రహరీ పనులు మినహా అన్ని పనులు వారం రోజుల్లో పూర్తి చేస్తామని డిఇఒ డాక్టర్ రంగారెడ్డి తెలిపారు. సోమవారం మున్సిపల్ హైస్కూల్లో ఆయన సమగ్ర శిక్ష పిఒ డాక్టర్ వేణుగోపాల్తో కలిసి విలేకరులతో మాట్లాడారు. జిల్లాలో 1081 పాఠశాలలు, 82 అంగన్వాడీ కేంద్రాలు, 23 జూనియర్ కళాశాలలు నాడు-నేడు రెండో విడత కింద ఎంపికయ్యాయని తెలిపారు. రూ.526 కోట్ల పనులు చేపడుతున్నామని చెప్పారు. ఆదోని డెవలప్మెంట్ అథారిటీ కింద 5 ఉన్నత పాఠశాలలో, 33 ప్రైమరీ పాఠశాలలో సౌకర్యా కల్పనకు రూ.26 కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. 259 స్కూళ్లలోని తరగతి గదుల్లో 2032 డిజిటల్ బోర్డులను అమర్చామని తెలిపారు. 427 స్కూళ్లలో 1,039 స్మార్ట్ టీవీలను పంపిణీ చేశామన్నారు. 2,92,955 మంది విద్యార్థులకు రూ.2500 విలువ చేసే జగనన్న విద్యా కానుక కిట్లను అందిస్తున్నామన్నారు వాటి విలువ రూ.73.23 కోట్లు అని తెలిపారు. బెల్టు, నోట్ బుక్ మినహా పూర్తిస్థాయిలో జెవికె కిట్లు పాఠశాలలకు అందాయన్నారు.

వివరాలు వెల్లడిస్తున్న డిఇఒ రంగారెడ్డి

పోషకాహారం అందించడమే ధ్యేయం

- ఎండిఎం అసిస్టెంట్ డైరెక్టర్ శామ్యూల్ పాల్

ప్రజాశక్తి - గోనెగండ్ల

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్థికీ నాణ్యమైన పోషకాలతో కూడిన మధ్యాహ్న భోజనాన్ని అందించడమే జగనన్న గోరుముద్ద పథకం ధ్యేయమని మధ్యాహ్న భోజన పథకం (ఎండిఎం) జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ శామ్యూల్ పాల్ తెలిపారు. సోమవారం రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలు ప్రారంభమైన సందర్భంగా గోనెగండ్లలోని మెయిన్ ప్రాథమిక పాఠశాలలో ఎంఇఒ వినోద్ కుమార్తో కలిసి జగనన్న గోరుముద్ద రాగిజావను పంపిణీ చేశారు. అనంతరం జగనన్న విద్యా కానుక పథకం కింద ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న బ్యాగ్, జత బూట్లు, రెండు జతల సాక్స్లు, పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, రెండు జతల యూనిఫామ్, బెల్టు, డిక్షనరీతో కూడిన కిట్లను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ... ఈఏడాది జిల్లావ్యాప్తంగా కొత్తగా 2.74 లక్షల మంది విద్యార్థులకు జగనన్న గోరుముద్ద పథకంలో భాగంగా మధ్యాహ్న భోజనాన్ని అందిస్తున్నామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థి ప్రోటీన్లు, విటమిన్లతో కూడిన పోషకాహారాన్ని తీసుకోవాలన్నదే తమ ధ్యేయమని తెలిపారు. గోరుముద్ద పథకంలో అవసరమైన రాగి పిండి, బియ్యం, చిక్కీలు, గుడ్లు పాఠశాలలకు చేరుతున్నాయని చెప్పారు.

విద్యా కానుక కిట్లు అందజేస్తున్న శామ్యూల్ పాల్

డిటిపి ఆపరేటర్కు ఆర్థిక సాయం : గోనెగండ్లలోని విద్యా వనరుల కేంద్రంలో వై.చెన్నకేశవులు డేటా ఎంట్రీ ఆపరేటర్గా పని చేస్తున్నారు. నాలుగు రోజుల క్రితం గుండె సంబంధిత అనారోగ్యానికి గురైన ఆయన కర్నూలు ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. అతని కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న ఎండిఎం ఎడి.శామ్యూల్ పాల్ వెంటనే రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ప్రధానోపాధ్యాయులు బతకన్న, సిఆర్పిలు పుల్లన్న, రవికుమార్ పాల్గొన్నారు.

వంద శాతం పూర్తి కావాల్సిందే

- ఆలూరు ఆర్డబ్ల్యుఎస్ డిఇఇ మల్లికార్జున

ప్రజాశక్తి - చిప్పగిరి

ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నాడు-నేడు పథకం కింద ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన నిర్మాణాలను వంద శాతం పూర్తి కావాల్సిందేనని ఆలూరు ఆర్డబ్ల్యుఎస్ డిఇఇ మల్లికార్జున సంబంధిత కాంట్రాక్టర్లను ఆదేశించారు. సోమవారం ఆర్డబ్ల్యుఎస్ ఎఇ రామనీలా ఆధ్వర్యంలో చిప్పగిరితో పాటు తిమ్మాపురం గ్రామంలోని పాఠశాలలో జరుగుతున్న నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పాఠశాలలు ప్రారంభమయ్యే నాటికి పనులన్నీ పూర్తి కావాలని ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చిందన్నారు. అందుకు విరుద్ధంగా ఆలస్యం చేయడం మంచిది కాదని ఆయా పాఠశాలల సిబ్బందిని, కాంట్రాక్టర్లను హెచ్చరించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు అన్ని వసతులూ ఉంటేనే మక్కువ చూపిస్తారని తెలిపారు. వేరే పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు కూడా ప్రభుత్వ పాఠశాలలో బాగున్నాయని ఇక్కడే చేరేందుకు మక్కువ చూపుతారన్నారు. ఎంత త్వరగా పూర్తయితే అంత మంచిదని సిబ్బందికి సూచించారు.

నిర్మాణంలో ఉన్న పాఠశాలను పరిశీలిస్తున్న మల్లికార్జున

తాలూకా క్లస్టర్ ఇన్ఛార్జీ పదవికి

మాధవ రావు రాజీనామా..?

- నేడో, రేపో అధికారిక ప్రకటన

- ఇద్దరు ముఖ్య నాయకులపై గుర్రు

- బ్రాహ్మణ అస్త్రాన్ని ప్రయోగించనున్న మాధవ రావు

- 2024లో బీవీకి పోటీగా టిడిపి రెబల్ అభ్యర్థిగా బరిలోకి..?

ప్రజాశక్తి - నందవరం

అందరూ అనుకున్నట్లు ఆ ఇద్దరు ముఖ్యపాత్ర పోషించి, ఇరు కుటుంబాల మధ్య రగులుతున్న అగ్గికి మరింత ఆజ్యం పోశారు. చిన్న సమస్యను భూతద్దం పెట్టి పెద్దగా చూపించి చిన్నాన్న, కొడుకు మధ్య చిచ్చు పెట్టి వారందరి మధ్య దూరాన్ని మరింత పెంచారు. ఆ ఇద్దరు ముఖ్య నాయకులు. నందవరం రాజకీయం మరింత ఆసక్తిగా మారింది. నందవరం మేజర్ గ్రామంలో టిడిపిలో దేశాయి కుటుంబానిది ప్రత్యేక స్థానం. 2013కు ముందు పంచాయతీ ఎన్నికల నుంచి టిడిపిలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు మాధవరావు దేశాయి. 2019 ఎన్నికల్లో పార్టీ ఓడిపోయినా మాజీ ఎమ్మెల్యే బీవీ.జయ నాగేశ్వర రెడ్డి వెనుకే నడిచారు. బీవీకి సన్నిహితంగా ఉంటూ వచ్చిన ఇద్దరు వ్యక్తులు మాధవరావు ఉంటే తమకు రాజకీయ భవిష్యత్తు ఉండదని భావించి, గత నెలలో నందవరంలోని మరో గ్రూపును పార్టీలోకి రప్పించారు. మళ్లీ మాధవరావు దేశాయిని దెబ్బకొట్టాలని ఆయన అన్న కుటుంబానికి చెందిన దేశాయి నెట్వర్క్ అధినేత గురురాజ్ రావు దేశాయిని టిడిపికి రప్పించారు. అన్నీ గమనిస్తున్న మాధవరావు బీవీ ప్రతిపాదించిన తాలూకా క్లస్టర్ ఇన్ఛార్జీ పదవికి నేడో, రేపో రాజీనామా చేస్తున్నట్లు సమాచారం. తనను రాజకీయంగా ఎదుర్కోలేక తన కుటుంబంలోనే చీలికలు తెచ్చారని మాచాపురం గ్రామానికి చెందిన ముఖ్య నాయకుడు, హాలహర్వి పంచాయతీ పరిధిలోని మరో నాయకుడిపై మాధవరావు రాజకీయంగా వారిపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిసింది. మాజీ ఎమ్మెల్యే బీవీ, ఆ ఇద్దరి నాయకులపై రాజకీయంగా దెబ్బ తీయాలనే బ్రాహ్మణ అస్త్రాన్ని ఉపయోగించి, బ్రాహ్మణులకు ఎమ్మిగనూరు టిడిపి టికెట్ ఇవ్వాలని మంత్రాలయం మఠానికి చెందిన స్వామిజీలు, తాలూకా స్థాయిలోని బీవీపై అసంతృప్తితో ఉన్న నాయకులతో అధిష్టానంతో సంప్రదింపులు జరుపుతున్నట్లు ఆయన ముఖ్య అనుచరులు చర్చించుకుంటున్నారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సన్నిహితుడు, చేనేత వర్గానికి చెందిన మంగళగిరి ప్రాంత వాసి కొంకతి లక్ష్మీనారాయణకు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని ప్రతిపాదనలు పంపుతునట్లు సమాచారం. ఇదే జరిగితే ఆ ఇద్దరి స్వార్థ రాజకీయాల వల్ల మాజీ ఎమ్మెల్యే బీవీ రాజకీయ జీవితం ప్రశ్నార్థకంగా మారుతుందని రాజకీయ విశ్లేషకులు చర్చించుకుంటున్నారు.

మాధవ రావు దేశాయి, గురురాజా రావు దేశాయి

పార్టీలో చేరేందుకు అనుచరులతో వెళ్తున్న గురురాజ్ రావు దేశాయి

టిడిపికి మెజారిటీ తీసుకురావడమే లక్ష్యం

- గురురాజ్ దేశాయి

ప్రజాశక్తి - నందవరం

మండలంలో టిడిపికి అత్యధిక మెజారిటీ తీసుకురావడమే ప్రధాన లక్ష్యంగా పని చేస్తానని దేశాయి నెట్వర్క్ అధినేత, టిడిపి యువ నాయకులు గురురాజ్ రావు దేశాయి తెలిపారు. సోమవారం తన అనుచరులతో కలిసి టిడిపి జిల్లా అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ ఎమ్మెల్యే బీవీ.జయనాగేశ్వర రెడ్డి సమక్షంలో దాదాపు 100 కుటుంబాలు టిడిపిలో చేరాయి. ఈ సందర్భంగా గురురాజ్ దేశాయి మాట్లాడారు. తనపై నమ్మకం ఉంచి పార్టీలోకి ఆహ్వానించారని తెలిపారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలను కలుపుకుని పోయి, అందరికీ అండగా ఉండి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. ఇంతకుముందు పార్టీకి ఎంత మెజారిటీ వచ్చిందో బాగా శ్రమించి అంతకు మించి మెజారిటీ తీసుకొచ్చేందుకు కృషి చేస్తానన్నారు. అలాగే మాజీ ఎమ్మెల్యే బీవీ.జయ నాగేశ్వర రెడ్డిని మరో సారి ఎమ్మెల్యే చేసేందుకు కృషి చేస్తానన్నారు. మాజీ సర్పంచి రామన్న గౌడ్, గురురాజ్ దేశాయి యూత్ సభ్యులు సాధిక్, రఘు, రవి, శివ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పాఠశాలలో కానరాని పరిశుభ్రత

- అపరిశుభ్రంగా పాఠశాల ఆవరణం

- గాలివానకు పాఠశాల ఆవరణలో పడిపోయిన చెట్లు

- తొలిరోజు బోసిపోయిన పాఠశాలలు

ప్రజాశక్తి - చిప్పగిరి

ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చాలని ప్రభుత్వం నాడు-నేడు పథకం కింద రూ.కోట్ల నిధులు వెచ్చిస్తోంది. వాటిని సద్వినియోగం చేసుకోవడంలో ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు విఫలమవుతున్నారు. పాఠశాలలు తెరుస్తున్నారు, పరిశుభ్రంగా ఉంచుకుందామని మండలంలోని ఏ ప్రభుత్వ పాఠశాలలో కూడా ఏ అధికారికీ ఆలోచన రాకపోవడం శోచనీయమని ప్రజలు విమర్శిస్తున్నారు. నేమకల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గాలివానకు కూలిన చెట్లను తీసే వారే కరువయ్యారు. బెల్డోన గ్రామంలో నాడు-నేడు పథకం కింద చేపట్టిన పనుల్లో చాలా వరకు పెండింగ్లో ఉన్నాయని, విద్యార్థులు కూర్చోవడానికి కూడా బండ పరుపు వేయలేదని విద్యార్థుల తల్లిదండ్రులు తెలుపుతున్నారు. పాఠశాలలు ప్రారంభమవుతున్నా ఏ పాఠశాలలో కూడా నాడు-నేడు పనులు వంద శాతం పూర్తి కాలేదని పేర్కొంటున్నారు. రామదుర్గంలో మరమ్మతు పనులు పూర్తి కాలేదని, అన్ని అరకొరగా ఉన్నాయని తెలిపారు. ప్రయివేట్ పాఠశాలలో ఏ విధంగా వసతులు సమకూరుస్తున్నారో ప్రభుత్వ పాఠశాలలో కూడా అన్ని వసతులూ అందుబాటులో ఉండాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రూ.కోట్లు మంజూరు చేస్తున్నప్పటికీ కిందిస్థాయిలో ఆచరణ కనబడడం లేదని ఆయా గ్రామాల ప్రజలు విమర్శిస్తున్నారు. ఉన్నతాధికారులు ప్రభుత్వ పాఠశాలలపై ప్రాధాన్యత పెంచి అన్ని వసతులూ సమకూర్చేలా కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

అపరిశుభ్రంగా ఉన్న నేమకల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల

ఆలూరులో దొంగలు పడ్డారు...

ప్రజాశక్తి-ఆలూరు

ఆలూరులో వరుస దొంగతనాలు జరుగుతున్నా పోలీసులు ప్రేక్షకపాత్ర వహిస్తున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. ఆదివారం రాత్రి కొత్తబస్టాండ్ ముందున్న నబీ, గజేంద్ర దుకాణంలో నగదు, సరుకులు, హులేబీడు ఆంజనేయస్వామి గుడిలో హుండీ పగులగొట్టి నగదు దోచేసినట్లు బాధితులు, గ్రామస్తులు తెలిపారు. గతనెల 22న ఆలూరు స్టేట్ బ్యాంకు ఆవరణలో బ్యాంకు విశ్రాంత ఉద్యోగి తన ఖాతా నుంచి రూ.3 లక్షలు డ్రా చేసి, ద్విచక్ర వాహన బ్యాగ్లో పెట్టుకొన్న నగదును దొంగలు అపహరించారు. ఈ సంఘటన మరువకముందే వరుస దొంగతనాలు జరుగుతున్నందున పట్టణ వాసులు ఆందోళ చెందుతున్నారు. మంత్రి నియోజకవర్గ కేంద్రంలో పోలీసుల నిఘా నేత్రాలు లేకపోవడంతో దొంగలను గుర్తించడం కష్టతరమైనట్లు తెలిసింది.

ఆర్అండ్బి అధికారులపై చర్యలు తీసుకోవాలి- సిపిఎం

ప్రజాశక్తి - తుగ్గలి

తుగ్గలి నుంచి పెరవలి రోడ్డులో పనులు నిర్వహించని ఆర్అండ్బి అధికారులపై చర్యలు తీసుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి శ్రీరాములు కోరారు. సోమవారం తుగ్గలి, పెరవలి రోడ్డులో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తుగ్గలి నుంచి పెరవలి రోడ్డు రైల్వే స్టేషన్ దాకా ఆర్అండ్బి రోడ్డు బాగా దెబ్బతినిందన్నారు. కేవలం మట్టి రాళ్లు వేసి వదిలేశారని, రాకపోకలకు ఇబ్బంది కలుగుతోందని తెలిపారు. రెండు నెలల క్రితం మట్టి రాళ్లు వేశారే తప్ప తారు రోడ్డు వేయకపోవడం విచారకరమన్నారు. రోడ్డు సరిగా లేకపోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని తెలిపారు. ఇప్పటికే వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పారు. తుగ్గలి నుంచి పెరవలి రోడ్డు రైల్వే స్టేషన్ దాకా రోడ్డు గుంతలు గుంతలుగా ఉన్నప్పటికీ మరమ్మతుల పేరుతో కాలయాపన చేస్తున్న ఆర్అండ్బి అధికారులపై జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హమాలీ యూనియన్ నాయకులు ఈశ్వరప్ప, ఆనంద్, చెన్నయ్య, డీలర్ నాగన్న పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనానికి రాష్ట్రస్థాయి అవార్డులు

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

కర్నూలు జిల్లాలో అమలవుతున్న మధ్యాహ్న భోజనం పథకానికి రాష్ట్రస్థాయి అవార్డులు దక్కాయి. సోమవారం విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శామ్యూల్ పాల్ మాట్లాడారు. కర్నూలు జిల్లాకు మధ్యాహ్న భోజన పథకం అమల్లో ప్రథమ, ద్వితీయ అవార్డులు దక్కయన్నారు. విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం వడ్డిస్తున్నట్లు చెప్పారు. విద్యార్థులకు ఆరోగ్యవంతమైన వాతావరణంలో మధ్యాహ్న భోజనం పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రస్థాయి అవార్డులు పొందిన వారిని శామ్యూల్ పాల్ ప్రత్యేకంగా అభినందించారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో కల్లూరు ప్రతిభ

ప్రజాశక్తి - కర్నూలు హాస్పిటల్

ఎండిఎంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి వంటల పోటీల్లో జిల్లా నుంచి మొదటి స్థానంలో గంగమ్మ ఎంపిపిఎస్ రెగ్యులర్ శరీన్ నగర్, రెండో స్థానం రమిజాబీ ఎంపిపిఎస్ కస్తూరి నగర్ పాఠశాలల ఎండిఎంలు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. సోమవారం వారిని డిఇఒ రంగారెడ్డి, కల్లూరు ఎంఇఒ శ్రీనివాసులు, ఎండిఎం ఎడి శామ్యూల్పాల్ అభినందించారు.

పొలంలోకి వెళ్లకుండా అడ్డుకుంటున్నారు

తుగ్గలి : మండలంలోని ముక్కెళ్ల గ్రామంలో ఉన్న సర్వే నెంబర్ 253లో తమకు సర్వహక్కులు ఉన్నప్పటికీ కొంతమంది అడ్డుకుంటున్నారని రైతులు వాపోయారు. సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో జరిగిన స్పందనలో ముక్కెళ్ల గ్రామానికి చెందిన రైతులు అటక మునెప్ప, చిన్న మునెప్ప, మరి కొంతమంది రైతులు అర్జీ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పొలానికి సంబంధించిన అన్ని డాక్యుమెంట్లు, పట్టాదారు పాస్ పుస్తకం, పాత అగ్రిమెంట్లు, ఆన్లైన్లో అన్ని ఉన్నప్పటికీ గ్రామానికి చెందిన కొంతమంది 'ఆ పొలం మాది' అంటూ దౌర్జన్యం చేస్తున్నారని వాపోయారు. తుగ్గలి పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోవడం లేదని తెలిపారు. స్పందించిన తహశీల్దార్... విఆర్ఒతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామన్నారు.

ఆదోని అభివృద్ధికి కృషి చేయాలి

- మంత్రి బుగ్గనకు సిపిఎం వినతి

ప్రజాశక్తి - ఆదోని

అన్ని రంగాల్లో వెనుకబడిన ఆదోనికి ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించి అభివృద్ధికి పాటుపడాలని సిపిఎం నాయకులు కోరారు. సోమవారం పట్టణంలోని మున్సిపల్ హైస్కూల్లో జగనన్న విద్యా కానుక కిట్ల పంపిణీకి హాజరైన రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డికి సిపిఎం పట్టణ, మండల కార్యదర్శులు లక్ష్మన్న, లింగన్న, నాయకులు గోపాల్, తిప్పన్న, వీరేష్, వెంకటేష్, శ్రీను, శేఖర్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కర్నూలు నగరానికి, ఆదోని పట్టణానికి సుమారు 100 కిలోమీటర్ల దూరం ఉందని, ఇక్కడి నుంచి అక్కడ ఆస్పత్రికి వెళ్లాలంటే చాలా వ్యయంతో కూడుకున్నదని తెలిపారు. ఆదోని చుట్టుపక్కల సుమారు నాలుగు నియోజకవర్గాలకు కేంద్రంగా ఉందన్నారు. ఆదోని ఆస్పత్రిని జిల్లాస్థాయికి అప్ గ్రేడ్ చేసి సిటీ స్కాన్, ఎంఆర్ఐ, బెడ్ల సంఖ్య, డాక్టర్లు, నర్సుల సంఖ్య పెంచి ఇతర అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఆదోని పట్టణం రైల్వే ట్రాక్ మీద ఉన్న పాత బ్రిడ్జి పూర్తిగా పాడైపోయిందని, పెద్ద వాహనాలు తిరగకుండా నిషేధించినప్పటికీ బ్రిడ్జి ఏ సమయంలోనైనా కూలిపోయి ప్రమాదం పొంచి ఉందని తెలిపారు. గ్రామాల నుంచి వచ్చే పాదచారులకు ఏదైనా నష్టం సంభవించే అవకాశం కూడా ఉందని, మరమ్మతులు చేపట్టాలని కోరారు. రేణుకాంబ హోటల్ దగ్గర మెట్లెక్కే ఫుట్ ఓవర్ బ్రిడ్జి శిథిలావస్థకు చేరిందని, అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని తెలిపారు. ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితి ఉందన్నారు. పట్టణంలో కేవలం రెండు మాత్రమే హైస్కూళ్లు ఉన్నాయని, సౌకర్యాలను పరిగణనలోకి తీసుకొని మరిన్ని పెంచాలని కోరారు. పట్టణ జనాభా పెరుగుతున్నందున నీటి కొరత ఏర్పడకుండా అదనపు ఎస్ఎస్ ట్యాంకు నిర్మించాలని తెలిపారు. మండలంలో ఇప్పటికీ చాలా గ్రామాల్లో రక్షిత మంచినీరు అందే పరిస్థితి లేదని, తీవ్రమైన నీటి ఎద్దడి ఏర్పడిందని చెప్పారు. నీటి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. నియోజకవర్గానికి సాగునీరు సౌకర్యం తక్కువగా ఉందని, ఆదోని శివారు కొండల పరిసర ప్రాంతాల్లో రిజర్వాయర్ నిర్మించి సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. ఆదోని పట్టణ, గ్రామీణ భూముల విలువ పెంచడం వల్ల రిజిస్ట్రేషన్ ఫీజులు భరించలేని పరిస్థితి ఉందన్నారు. భూముల విలువను యథాతథంగా కొనసాగించాలని కోరారు. పట్టణంలో ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా బైపాస్ రోడ్డు పనులు పూర్తి చేయాలన్నారు. ట్రాఫిక్ రద్దీని నియంత్రించాలని, పోలీసు ఖాళీలను భర్తీ చేయాలని కోరారు. ఉపాధి హామీ చట్టాన్ని పట్టణ ప్రాంతాల్లో కూడా అమలు చేసి వ్యవసాయ కూలీలకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. సమస్యలను పరిశీలిస్తామని మంత్రి బుగ్గన హామీ ఇచ్చారు.

మంత్రి బుగ్గనకు సమస్యలు విన్నవిస్తున్న నాయకులు

నూతన ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనాన్ని మార్చాలి : సిపిఎం

ప్రజాశక్తి - ఆదోని

ఆదోనిలో ఏర్పాటు చేసిన నూతన ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనాన్ని మార్చాలని ఎస్ఎఫ్ఐ నాయకులు కోరారు. సోమవారం స్థానిక మున్సిపల్ పాఠశాలలో విద్యా కానుక కిట్ల పంపిణీలో పాల్గొన్న రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి శ్రీనివాసులు మాట్లాడారు. ఈ విద్యా సంవత్సరం నుంచే డిగ్రీ అడ్మిషన్లు ప్రారంభించి తరగతులు నిర్వహించడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. ఒకే భవనంలో మహిళా జూనియర్ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్వహణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని తెలిపారు. ఒక పూట తరగతులు నిర్వహించడం వల్ల గ్రామీణ ప్రాంత విద్యార్థులకు బస్సు సదుపాయం లేక ఇబ్బందులకు గురవుతారన్నారు. అరకొర వసతులతో సరైన ప్రయోగశాలు లేక డిగ్రీ విద్యార్థులు నాణ్యమైన విద్యకు దూరమవుతారని అన్నారు. ఎస్ఎఫ్ఐ నాయకులు గౌస్, పవన్, శశి పాల్గొన్నారు.

సమీక్షకు హాజరు కావాలి : ఎంపిడిఒ

ప్రజాశక్తి - కౌతాళం

కౌతాళం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం ఉదయం 11.30 గంటలకు నిర్వహించే సమీక్ష సమావేశానికి అధికారులు తప్పకుండా హాజరుకావాలని ఎంపిడిఒ సుబ్బరాజు కోరారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. వైఎస్ఆర్ బీమా ఎన్రోల్మెంట్, వివిధ సంక్షేమ పథకాల అమలు, తదితర అంశాలపై సమీక్ష సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషనల్ అసిస్టెంట్లు సమావేశానికి తప్పక హాజరు కావాలని కోరారు.

స్పందన అర్జీలను పరిష్కరించాలి

ప్రజాశక్తి - పత్తికొండ

స్పందనలో వచ్చిన ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని తహశీల్దార్ విష్ణు ప్రసాద్ అధికారులను ఆదేశించారు. సోమవారం పత్తికొండ తహశీల్దార్ కార్యాలయంలో స్పందన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మండలంలోని గ్రామీణ ప్రాంతాల నుంచి మూడు భూ సమస్యలు, మరణ ధ్రువీకరణ పత్రం కోసం అర్జీలు వచ్చియని తెలిపారు. సత్వరమే సమస్యలు పరిష్కరిస్తామని అర్జీదారులకు హామీఇచ్చారు. వ్యవసాయ, ఉద్యాన వన శాఖ అధికారులు స్పందనకు గైర్హాజరయ్యారు.

రాష్ట్రంలో టిడిపి అధికారంలోకి వచ్చేందుకు

ప్రతి కార్యకర్త కృషి చేయాలి

- మాజీ ఎమ్మెల్యే బీవీ

- బీవీ గెలుపుతోనే నియోజకవర్గ అభివృద్ధి

- టిడిపి జిల్లా అధ్యక్షులు సోమిశెట్టి

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం అధికారంలో రావడానికి ప్రతి కార్యకర్త నిరంతర కృషి చేయాలని, 9 నెలల కాలం కష్టపడ్డామంటే రాష్ట్ర అభివృద్ధి పథంలో నడుస్తుందని టిడిపి జిల్లా అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయ నాగేశ్వరరెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక సోమప్ప మెమోరియల్ హాలులో టిడిపి నియోజకవర్గస్థాయి విస్తృత సమావేశం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రాష్ట్రంలో రాక్షస పాలనకు చరమగీతం పాడేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. 2019 ఎన్నికల ముందు జగన్మోహన్ రెడ్డి అనేక హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారని విమర్శించారు. చెత్తపై కూడా పన్ను వేసిన చెత్త ముఖ్యమంత్రికి ప్రజలు బుద్ధి చెప్పాలని కోరారు. చంద్రబాబు ప్రతి హామీని నెరవేరుస్తారని, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు.

వెయ్యి మందితో గురురాజా దేశాయి టిడిపిలో చేరిక

నందవరం గ్రామానికి చెందిన దేశాయి నెట్వర్క్ అధినేత గురురాజారావు దేశాయి సుమారు 1000 మంది అనుచరులతో కలిసి టిడిపిలో చేరారు. వీరికి సోమిశెట్టి వెంకటేశ్వర్లు పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు.

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బీవీ

భవిష్యత్తు తరాలకు నాంది జగనన్న

- ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్

ప్రజాశక్తి - కోడుమూరు

భవిష్యత్తు తరాలకు నాంది ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి అని కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ జె.సుధాకర్ తెలిపారు. సోమవారం కోడుమూరు మండలం ప్యాలకుర్తి జిల్లా పరిషత్ హైస్కూల్లో జగనన్న విద్యా కానుక కిట్ల పంపిణీ చేపట్టారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే సుధాకర్ మాట్లాడారు. నాడు-నేడుతో రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా అభివృద్ధి చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని తెలిపారు. ఇంతకుముందు పాఠశాలలు ప్రారంభమైన పది రోజుల తర్వాత పుస్తకాలు, బ్యాగు, డ్రెస్, షూస్ కొనేవారని, ఇప్పుడు ప్రారంభమైన మొదటి రోజే అందుకుంటున్నారని చెప్పారు. ఫైనాన్స్ డైరెక్టర్ విజయకుమార్ యాదవ్, నాగేంద్రబాబు, మాదన్న, రంగస్వామి, గిరి, శ్రీనివాస్ యాదవ్, సులేమాన్, మిన్నెల్లా, అరుణ్ కుమార్, నాగార్జున, రవి, రమేష్, గౌరీ పాల్గొన్నారు.

పెద్దకడబూరు : పెద్దకడబూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రామ్మూర్తి ఆధ్వర్యంలో జగనన్న విద్యాకానుక కిట్లను పంపిణీ చేశారు. సోమవారం వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ పురుషోత్తం రెడ్డి, ఎంపిపి శ్రీవిద్య, వైసిపి మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి చేతులమీదుగా విద్యార్థులకు పంపిణీ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పేద విద్యార్థులకు జగనన్న విద్యాకానుక కిట్లు వరం లాంటివని తెలిపారు. ప్రతి విద్యార్థీ జగనన్న విద్యా కానుక కిట్లను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థీ ఉన్నత చదువులు చదవాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్యార్థులకు కోసం దాదాపు రూ.1000 కోట్లు ఖర్చు చేసి విద్యా కానుక కిట్లను అందజేస్తున్నారని తెలిపారు. పాఠశాల కమిటీ ఛైర్మన్ బరుసబ్బు, అనిల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యాకానుక కిట్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సుధాకర్

మాట్లాడుతున్న టిడిపి ఇన్ఛార్జీ తిక్కారెడ్డి

నవరత్నాలు కాదు.. నవ మోసాలు

- టిడిపి ఇన్ఛార్జీ తిక్కారెడ్డి

ప్రజాశక్తి - పెద్దకడబూరు

వైసిపి ప్రభుత్వం అమలు చేస్తున్నది నవరత్నాలు కాదని, నవ మోసాలని టిడిపి ఇన్ఛార్జీ తిక్కారెడ్డి, తెలుగు రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నర్వ రమాకాంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. సోమవారం టిడిపి మండల అధ్యక్షుడు బసులదొడ్డి వీరన్న ఆధ్వర్యంలో పెద్దకడబూరు గ్రామ శివారులోని జగనన్న కాలనీలో మౌలిక వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా తిక్కారెడ్డి మాట్లాడారు. ఇక్కడ వైసిపి మండల నాయకుల పుణ్యమా అని వంకకు దగ్గరలో, ఏమాత్రం విలువలేని స్థలాన్ని కట్టబెట్టి పేదలను మోసం చేశారని విమర్శించారు. జగనన్న కాలనీలో ఎలాంటి వసతులూ లేవని, వైసిపి మోసాలకు జగనన్న కాలనీ నిలువెత్తు సాక్ష్యమని దుయ్యపట్టారు. టిడిపి నాయకులు ఏసు, మీసేవ ఆంజనేయులు, నరసన్న, తలారి అంజి, సత్య నగర్ సత్యనారాయణ, నరసన్న పాల్గొన్నారు.

'పేద విద్యార్థుల అభివృద్ధికి కృషి'

దేవనకొండ : కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా నాడు-నేడు పనులతో వైసిపి ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలను మార్చి పేద విద్యార్థుల అభివృద్ధికి కృషి చేస్తోందని సర్పంచి అరుణ్ కుమార్ తెలిపారు. సోమవారం మండలంలోని తెర్నేకల్ గ్రామంలో జగనన్న విద్యా కానుక కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన పథకాల్లో విద్యా రంగానికి పెద్దపీట వేశారని తెలిపారు. పిల్లలకు నాణ్యమైన విద్యనందించి పదో తరగతి విద్యార్థులందరూ ఉత్తీర్ణత సాధించేలా, విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించి వారి పునాదులకు బాటలు వేయాలని ఉపాధ్యాయులను కోరారు. బదిలీల్లో భాగంగా తెర్నేకల్కు నూతనంగా 23 మంది ఉపాధ్యాయులు బాధ్యతలు చేపట్టారు. ప్రధానోపాధ్యాయులు ఎస్డిఎస్.జ్యోతి, పాఠశాల కమిటీ ఛైర్మన్ వెంకప్ప, వైస్ ఛైర్మన్ అంకమ్మ, పెద్దయ్య పాల్గొన్నారు.

అక్రమ మద్యం స్వాధీనం

వెల్దుర్తి : మండలంలోని గోవర్ధనగిరి గ్రామానికి చెందిన, బోయ మద్దమ్మ, లక్ష్మీ నగరంకు చెందిన బోయ అయ్యాస్వామి 46 డిప్స్ ఒరిజినల్ ఛాయస్ డీలక్స్ విస్కీ టెట్రా ప్యాకెట్స్ అమ్ముతున్నట్టు సమాచారం రావడంతో ఎక్సైజ్ శాఖ అధికారులు వెల్దుర్తి పోలీస్ సిబ్బందితో కలిసి దాడి చేసి అక్రమ మద్యంను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను రిమాండ్ నిమిత్తం డోన్ ఎక్సైజ్ మెజిస్ట్రేట్ ఎదుట హాజరు పరచారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి

- 33వ వార్డులో 'గడపగడపకు మన ప్రభుత్వం'

ప్రజాశక్తి - కర్నూలు హాస్పిటల్

రాష్ట్రంలో అర్హులైన ప్రతి కుటుంబానికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి తెలిపారు. సోమవారం ఎమ్మెల్యే, టిటిడి ధర్మకర్తల మండలి సభ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కల్లూరు అర్బన్ 33వ వార్డు 85వ సచివాలయం కల్లూరులో గడపగడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. కాలనీలోని ప్రతి గడపకూ వెళ్లి రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేపడుతున్న పాలన గురించి ప్రజలకు వివరిస్తూ జగనన్న ప్రభుత్వాన్ని దీవించాలని కోరారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ అందేలా చూడాలని సంబంధిత సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. స్థానిక వార్డు కార్పొరేటర్ మైతాపు నరసింహులు, కార్పొరేటర్ స్టాండింగ్ కమిటీ మెంబర్ సాన శ్రీనివాసులు, కార్పొరేటర్లు సంగాల సుదర్శన్ రెడ్డి, నారాయణరెడ్డి, కాశపోగు జయరాముడు, తిరుపాల్, వైజా బాలచంద్ర రెడ్డి, కార్పొరేటర్, వైసిపి మహిళ విభాగం జోనల్ ఇన్ఛార్జీ శ్వేతారెడ్డి, 33వ వార్డు నాయకులు రంగప్ప, జగదీష్, భాస్కర్, దేవాలయ కమిటీ ఛైర్మన్ వెంకటేశ్వర్లు, వైసిపి లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాటి పుల్లారెడ్డి, వైసిపి యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అక్కిమి హనుమంతు రెడ్డి, ఎస్సీ సెల్ నంద్యాల పార్లమెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి శివ సందేపోగు పాల్గొన్నారు.

పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే కాటసాని

పత్రిక ప్రకటన

యావన్మందికి తెలియజేయడము ఏమనగా శ్రీ యం.రామాంజనేయులు అలియాస్ యం.విజయ రామాంజనేయులు అని రెండు పేర్లుతో పిలుస్తాము. అని పత్రిక ముఖముగా తెలియజేయుచున్నాను.

ఇట్లు
తమవిధేయుడు
యం.రామాంజనేయులు అలియాస్
యం.విజయరామాంజనేయులు
తండ్రి యం.అంజనేయులు
ఇంటి నెంబర్ 69/205-4,
జోహరాపురం, కర్నూలు టౌన్

మహారాజశ్రీ కర్నూలు ఒకటవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో
ఓ.యస్.నెం.792/2022

యస్. వెంకటరామయ్య. ...వాది
- ఎదురి -
డాక్టర్. షేక్ మన్సూర్ బాషా వగైరా. ...ప్రతివాదులు

2.వ ప్రతివాదికి దావా సమన్లు

పువ్వాడి రఘురామయ్య తండ్రి పి.రాంమోహన్,
ఇంటి. నెంబర్.8-40-8-36, అయ్యప్పస్వామి నగర్,
ఇండస్ట్రియల్ ఎస్టేట్, కల్లూరు,కర్నూలు-518002.

పై నంబరు దావాలో వాది, ప్రతి వాదుల నుండి దావ మొత్తము రూ.6,86,133/-లు వగైరా రాగోరి ఇందుపైన ముందు వడ్డీ మరియు కోర్టు ఖర్చులు రాగోరి దావదాఖలు చేసినాడు. ఇందులో 2 వ ప్రతివాది అయిన మీకు ఆక్షేపణ ఉన్న 21-06- 2023వ తేదీ పగలు 10:30 గంటలకు పైకోర్టులో హాజరై తెలుపు కొనవలెను. లేని ఎడల మీ పరోక్షమున పై దావాను విచారించి తీర్మానించబడును.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా : 21-6-2023

బి.వి.హరి ప్రసాద్,
వాది పరం న్యాయవాది, కర్నూలు.

మాట్లాడుతున్న సిపిఎం సీనియర్ నాయకులు రాజశేఖర్ తదితరులు

లోపాలకు తావు లేకుండా..

విద్యా కానుక కిట్లు

జగనన్న విద్య కానిక హత్యలు పంపిణీ చేస్తున్న జిల్లా కలెక్టర్, అధికారులు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ఎలాంటి లోపాలకు తావు లేకుండా జగనన్న విద్యాకానుక కిట్ల పంపిణీకి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజిర్ జిలానీ సామూన్ హెడ్మాస్టర్లు, ఉపాధ్యాయులను ఆదేశించారు. సోమవారం నంద్యాల మండలం చాపిరేవుల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పిల్లలకు జగనన్న విద్యా కానుక కిట్ల పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మిస్ మ్యాచ్ కాకుండా జగనన్న విద్యాకానుక కిట్ల పంపిణీపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. 1వ తరగతి నుండి 9వ తరగతి వరకు చదివే విద్యార్థులకు పంపిణీ చేసే బైలింగ్వల్ టెస్ట్ బుక్స్‌లో ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూసుకోవాలన్నారు. 10వ తరగతి చదివే విద్యార్థులకు ఇంగ్లీష్, తెలుగు మీడియంల వారీగా వచ్చిన పాఠ్య పుస్తకాలను విడివిడిగా సక్రమంగా పంపిణీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులకు ఇస్తున్న రాగి జావను కలెక్టర్ పరిశీలించి విద్యార్థులకు అందజేస్తూ తను కూడా స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అనురాధ, సమగ్ర శిక్ష సెక్టోరల్ అధికారి లలిత తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు విద్యాకానుక వరం

- మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్

డోన్ : విద్యార్థులకు జగనన్న విద్యా కానుక ఒక వరమని డోన్ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ అన్నారు. సోమవారం డోన్ పట్టణం లోని పాతపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ప్రధానోపాధ్యా యురాలు పద్మావతమ్మ అధ్యక్షతన జగనన్న విద్యాకానుక పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్, ఎంపీపీ రాజశేఖర్ రెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ లు కొత్రికె హరికిషన్,ఎస్ఎండి.జాకీర్ హుస్సేన్,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లెంపల్లె రామచంద్రుడు ఎంఈఓ ప్రభాకర్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు ఎం.వెంకట సుబ్బారెడ్డి,శివప్రసాద్, వెంకటరమణ,రవిశేఖర్,లక్ష్మయ్య,వెంకటలక్ష్మీ, లక్ష్మీ కాంత రెడ్డి,సంజీవరెడ్డి,శివన్న, సుబ్బరాయుడు,రఘునాథ్, శ్రీనివాసులు, జయసుబ్బారాయుడు,లీలావతమ్మ, రాధ,దేవేంద్రప్ప, బానుప్రకాష్ రెడ్డి, ఆదినారాయణ, భారతి,బాబు, అల్లిపీరా, మద్దిలేటి,సుబాన్,సురేష్,మధుసూదన్ రెడ్డి, విజయకుమార్,భూకాంత రెడ్డి, శ్రీనివాసులు,ఎస్తేరమ్మ,లక్ష్మీ ప్రభావతి,భాను, ప్రసాదరావు, రవీంద్రశర్మ,సిఆర్పి రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటు పాఠశాలలు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు

- మున్సిపల్ చైర్మన్ డాక్టర్ మారుఫ్ ఆసియా

ఆత్మకూర్ : రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసే దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ముందుకు వెళున్నారని ఆత్మకూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ మారుఫ్ ఆసియా అన్నారు. సోమవారం పట్టణంలోని ఉర్దూ జిల్లా పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో 4వ విడత జగనన్న విద్యా కానుక కిట్లను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ వరాల మాలిక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆయుబ్ అహ్మద్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న విద్యా కానుక కిట్లను అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్

బనగానపల్లె : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న విద్యా కానుక కిట్లను ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకొని విద్యాభివృద్ధిలో ముందుకెళ్లాలని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, ఉపాధ్యాయులు విద్యా కానుక కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విద్యార్థుల శ్రేయస్సు, సమాజ అభివద్ధి కాంక్షించి పాఠశాలల్లో అనేకమార్పు తీసుకురావడానికి కృషి చేస్తున్నారని తెలిపారు. మనబడి నాడు నేడు, విద్యామృతం ,జగనన్న గోరుముద్ద ,జగనన్న విద్యా కానుక ,అమ్మ ఒడి తదితర బృహత్తరమైన కార్యక్రమాలు చేపడుతున్నారని కొనియాడారు. ఉపాధ్యాయులు ప్రభుత్వం తీసుకునే కార్యక్రమాలు పాఠశాలల్లోని విద్యార్థులకు అన్ని రకాలుగా చేరేటట్లుగా కృషి చేయాలని, విద్యాభివృద్ధికి బాటలు వేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో

తరువాయి 6లో..

ప్రజా సమస్యల పరిష్కారానికి

పోరాటాలకు సిద్ధం కావాలి : సిపిఎం

ప్రజాశక్తి - ఆత్మకూర్

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలోని వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ప్రజా సమస్యలను పక్కన పెట్టిందని సిపిఎం సీనియర్ నాయకులు ఏ. రాజశేఖర్,పట్టణ కార్యదర్శి ఏ.రణధీర్ లు అన్నారు. సోమవారం పట్టణంలోని సుదర్శన వర్మ భవన్ నందు సిపిఎం పట్టణ కమిటీ సమావేశం పట్టణ నాయకులు షైక్ ఇస్మాయిల్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో మేధావుల పైన,ప్రజాతంత్ర వాదుల పైన, దళితులు మైనార్టీల పైన దాడులు పెరిగాయన్నారు. ఎన్నికల ముందు ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేక హోదా బిజెపి అధికారంలోకి వస్తే ఐదు సంవత్సరాలు కాదు 10,15 సంవత్సరాలు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి 9 సంవత్సరాలు అయినా హోదా మాటనే ఎత్తుతలేరన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్నటువంటి వైసీపీ ప్రభుత్వం ఇంటి,చెత్త పన్నుల పేరుతో ప్రజల మీద భారాలు మోపి ఇబ్బందుల పాలు చేస్తున్నారని అన్నారు. ఇంట్లో ఉండే విద్యుత్ మీటర్ల స్థానంలో స్మార్ట్ మీటర్లను బిగిస్తామని చెప్పడం హాస్యస్పదంగా ఉందన్నారు. చేగువేరా వర్ధంతి సందర్భంగా ఈ నెల 14 వ తేదీ బుధవారం చెస్ పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆసక్తి గలవారు కింది నెంబర్స్‌కు 9494592627, 9866359831, 9000064551 ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం పట్టణ నాయకులు మంజుల, ఏ సురేంద్ర,ఎన్. స్వాములు, సద్దాం హుసేన్ తదితరులు పాల్గొన్నారు.

చట్ట పరిధిలో న్యాయం చేస్తాం

- జిల్లా ఎస్పీ. కె.రఘువీర్ రెడ్డి

వికలాంగుడి నుండి వినతిపత్రం స్వీకరిస్తున్న జిల్లా ఎస్పీ

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

పోలీస్ స్పందనలో వచ్చిన ఫిర్యాదులపై విచారణ జరిపి చట్ట పరిధిలో న్యాయం చేస్తామని జిల్లా ఎస్పీ. కె.రఘువీర్ రెడ్డి అన్నారు. సోమవారం నంద్యాల జిల్లా బొమ్మల సత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఫిర్యాధిదారుల నుంచి జిల్లా ఎస్పీ ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదుల్లో ఎక్కువగా సివిల్ తగాదాలు వచ్చాయి. ఫిర్యాదులపై అదికారులు తీసుకున్న చర్యలను జిల్లా కార్యాలయానికి ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని, ప్రతి సోమవారం ప్రతి పోలీసు స్టేషన్ సర్కిల్ ఆఫీసులలో, డీస్పీ ఆఫీసులలో స్పందన కార్యాక్రమం నిర్వహించి సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. నంద్యాల జిల్లా ఎస్పీ స్పందకు వచ్చిన ఫిర్యాదిదారులకు ఓంకారం దేవస్థానం వారిచే భోజన వసతి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి జెవి సంతోష్, సీఐ దస్తగిరి బాబు, దిశ పోలీసు స్టేషన్ ఎస్ఐ దనమ్మ, తదితరులు పాల్గొన్నారు.

బడిఈడు పిల్లలు పాఠశాలల్లోనే ఉండాలి

- జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సామూన్

అవగాహన ర్యాలీని ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్, లేబర్ ఆఫీసర్ తదితరులు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

బడిఈడు పిల్లలందరూ బడిలోనే ఉండాలని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సామూన్ కార్మిక శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకుని కార్మిక శాఖ ఆధ్వర్యంలో నంద్యాల పట్టణంలోని మునిసిపల్ కార్యాలయం నుండి "ప్రపంచ బాల కార్మిక నిర్మూలన వ్యతిరేక అవగాహన ర్యాలీని" జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. మున్సిపల్ కమిషనర్ రవిచంద్రా రెడ్డి, ఎఎస్‌పి వెంకట రాముడు, కార్మిక శాఖ సహాయ కమిషనర్ బషీరున్నిసా బేగం, సంక్షేమ శాఖ డిడి చింతామణి డ్వామా పిడి రామచంద్ర రెడ్డి, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చిన్న పిల్లలను పనిలో పెట్టుకోవడం చట్టరీత్యా నేరమని అలాంటి సంస్థలపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. చిన్న పిల్లలు పనిలో కాకుండా పాఠశాలలో విద్యనభ్యసించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్మిక శాఖ సహాయ కమిషనర్ బషీరున్నిసా బేగమ్ మాట్లాడుతూ ప్రభుత్వం జూన్ మాసాన్ని బాల కార్మిక నిర్మూలపు మాసంగా ప్రకటించి ఒదన్నారు. జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు ఈ మాసం మొత్తం వివిధ శాఖల సమన్వయంతో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న రామకృష్ణ రెడ్డి

నంద్యాల : స్థానిక శ్రీరామకష్ణ డిగ్రీ, పీజీ కళాశాలలో బాల కార్మిక వ్యతిరేక దినోత్సవంను నిర్వహించారు. ఈ కార్యక్రమం శ్రీ రామకృష్ణ విద్యాసంస్థల అధినేత డాక్టర్ జి.రామకృష్ణారెడ్డి అధ్యక్షతన కళాశాల సంచాలకులు జీ .హేమంత్ రెడ్డి నేతృత్వం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శ్రీ రామకృష్ణ విద్య సంస్థల అధినేత రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ బాల కార్మిక నిర్మూలనకు పాటు పడాలని అన్నారు. ద్వితీయ రెండవ సంవత్సరం విద్యార్థులు సీఎస్పీ ప్రాజెక్ట్‌ని బాల కార్మిక వ్యవస్థపై చేశామని తెలిపారు.

పగిడ్యాల: బడి ఈడు పిల్లలు బడిలో ఉండాలని చదువుకునే వయసులో పనికి పంపించవద్దని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జూనియర్ అసిస్టెంట్ తోకల పీతాంబ రెడ్డి అన్నారు. సోమవారం పగిడ్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు కలిసి పగిడ్యాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పీతాంబ రెడ్డి మాట్లాడుతూ పిల్లలని పాఠశాల్లో చేర్పించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తల్లిదండ్రులకు సూచించారు.

ఇంటింట ప్రచారం చేస్తున్నా జూనియర్ అసిస్టెంట్ పితాంబ రెడ్డి

రక్తదానంలో భాగస్వాములు కండి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

స్వచ్ఛంద రక్తదాన కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సామూన్ పిలుపునిచ్చారు. సోమవారం కలెక్టరేట్లోని వైయస్సార్ సెంటర్లో స్పందన కార్యక్రమం అనంతరం అంతర్జాతీయ రక్తదాన దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 14 నుండి నిర్వహించే స్వచ్ఛంద రక్తదాన కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. స్వచ్ఛంద రక్తదాన ఉద్యమానికి మద్దతుగా ఆళ్లగడ్డ, బేతంచర్ల, నంద్యాల తదితర అన్ని మండల కేంద్రాలలో స్వచ్ఛంద రక్తదాన శిబిరాలు ఏర్పాటు ఏర్పాటు చేసి రక్తదానంపై అవగాహన ర్యాలీలు సదస్సులు నిర్వహించి ప్రమాణ స్వీకారం కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. అంతర్జాతీయ రక్తదాన దినోత్సవం పురస్కరించుకొని నంద్యాల జిల్లా రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు చేపట్టనున్నట్లు రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ దస్తగిరి తెలిపారు. అంతకుముందు రక్తం గ్రూపులు, రక్తదాన ప్రక్రియను కనిపెట్టిన శాస్త్రవేత్త కార్ల్ ల్యాండ్ స్టైనర్ చిత్రపటానికి కలెక్టర్, జాయింట్ కలెక్టర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జిల్లా అధికారుల చేత స్వచ్ఛంద రక్తదాన ఉద్యమానికి మద్దతుగా జిల్లాధికారులందరూ ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పుల్లయ్య, జిల్లా లెప్రసి అధికారి డాక్టర్ బాలాజీ, డిసిహెచ్ఎస్ డాక్టర్ జఫరుల్లా, రెడ్ క్రాస్ కోశాధికారి నాగేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు ఉస్మాన్ బాష, అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రమాణం చేస్తున్న జిల్లా కలెక్టర్ జాయింట్ కలెక్టర్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు

వాలంటీర్ వ్యవస్థ దేశానికి ఆదర్శం

- ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి

ప్రజాశక్తి - మహానంది

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన గ్రామ, వార్డు వాలంటీర్ వ్యవస్థ దేశానికి ఆదర్శం అని ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి అన్నారు. సోమవారం నాడు మహానంది గ్రామంలో వాలంటీర్లకు సేవా పురస్కారాలను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేయడంలో ప్రభుత్వానికి ప్రజలకు వారదులుగా వాలంటీర్లు విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బుడ్డారెడ్డి యశస్విని, మహానంది ఆలయ చైర్మన్ మహేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పగిడ్యాల ఇఒఆర్‌డిగా నాగేంద్రయ్య

ప్రజాశక్తి - పగిడ్యాల

పగిడ్యాల మండల ఇఒఆర్‌డిగా బిఎల్ నాగేంద్రయ్య సోమవారం బాధ్యతలు చేపట్టారు. నాగేంద్రయ్య చాగలమర్రి మండలం ఇఒఆర్‌డిగా బాధ్యత నిర్వహిస్తూ సాధారణ బదిలీలో భాగంగా పగిడ్యాల మండలానికి బదిలీపై వచ్చారు. నాగేంద్రయ్య మాట్లాడుతూ అందరి సహకారంతో మండలాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. పగిడ్యాల ఇఒఆర్‌డిగా విధులు నిర్వహిస్తున్న పుల్లయ్య ఎంపీడీవోగా పదోన్నతిపై అనంతపురం రూరల్ మండలానికి బదిలీపై వెళ్లారు.

అవుకు వ్యవసాయ అధికారిగా అబ్దుల్ హక్

ప్రజాశక్తి - అవుకు

అవుకు మండల వ్యవసాయ అధికారిగా అబ్దుల్ హక్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న వ్యవసాయ అధికారి ప్రసాద్ రావు నంద్యాల వ్యవసాయ అధికారిగా బదిలీ కావడంతో ఆయన స్థానంలో అబ్దుల్ హక్ పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి అబ్దుల్ హక్ మాట్లాడుతూ మండలంలోని రైతులు ఏ సమస్య వచ్చినా సంప్రదించాలని తెలిపారు.

ముందు చూపేది..?

పని చేయని కొళాయిలు

- పాఠశాల్లో సమస్యలు తిష్ట

- అరకొరగానే నాడు నేడు పనులు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

విద్యా సంవత్సరం ప్రారంభమైంది. విద్యార్థులు పాఠశాలలకు వెళ్లారు. వారికీ సమస్యలు స్వాగతం పలికాయి. అధికారుల ముందు చూపు లేకనో... నిర్లక్ష్యమో.. ఏమో తెలియదు కానీ నంద్యాల మున్సిపల్ హై స్కూల్‌లో మాత్రం సమస్యలు తిష్ట వేశాయి. పాఠశాలలో కనీసం మౌలిక సదుపాయాలు లేవు. ఒక్క వైపు ప్రభుత్వం నాడు-నేడు కింద తొమ్మిది రకాల మౌలిక వసతులు కల్పించాలని చెప్పుతున్న ఆచరణలో మాత్రం ముందుకు సాగడం లేదు. నంద్యాల మున్సిపల్ పాఠశాలలో గత ఏడాది నాడు నేడు కింద పనులు ప్రారంభం అయ్యాయి. కానీ నీటికి ఆ పనులు పూర్తి కాకపోవడంతో సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నాయి. 500 మంది ఉన్న ఈ పాఠశాలలో ఒక్క కొళాయి మాత్రమే పని చేస్తుంది. పైపు లైన్ ఉన్న వాటికి మిగిలినవి పని చేయడం లేదు. అలాగే మూత్రశాలలు మరీ అధ్వాన్నంగా తయారయ్యాయి. పిల్లలు బాత్రూం వెళ్లాలంటే కంపు, దుర్వాసనతో పిల్లలు అల్లాడుతున్నారు. కనీసం కూర్చోడానికి బెంచీలు కూడా లేక పిల్లలు మొదటి రోజే కింద కూర్చుంటున్నారు. ఇదిలా ఉండగా జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, జిల్లా పరిషత్ పాఠశాల ల్లో ఇదే పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

అసంపూర్ణంగా నాడు నేడు పనులు

వైసిపికి పతనం తప్పదు

డోన్ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి

యువకులకు టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ధర్మవరం సుబ్బారెడ్డి

ప్రజాశక్తి-డోన్

ఎప్పుడు ఎన్నికలు వచ్చినా వైసీపీ ప్రభుత్వానికి ప్రజల చేతుల్లో పతనం తప్పదని డోన్ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో 29, 30 వార్డులకు చెందిన 50 మంది యువకులు సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో టిడిపిలో చేరారు. యువకులకు టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి సుబ్బారెడ్డి ఆహ్వానించారు. రవి,డౌలు,సూరి, సురేంద్ర,సూర్య ప్రకాష్,చాంద్ బాష, మున్నా, రాంమోహన్, మధు,హిటీష్,చరణ్, రామకష్ణ, మనోజ్,కిరణ్,కిషోర్, హేమంత్,మణి, నారేంద్ర,యశ్వంత్,మహబూబ్ బాషాలతో పాటు మరికొంత మంది టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా డోన్ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్ అబద్ధపు వాగ్దానాలతో ప్రజలను వంచించారని మండిపడ్డారు. నిరుద్యోగ యువకులకు ప్రతి ఏటా జగన్ క్యాలెండర్ విడుదల చేస్తామని చెప్పి నిలువునా ముంచేసారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజలతో పాటు యువత మొత్తం చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని ఎదురు చూస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి వలసల రామకృష్ణ, డోన్ పట్టణ టిడిపి అధ్యక్షులు చాటకొండ శ్రీనివాసులు,నంద్యాల జిల్లా టిడిపి కార్యదర్శి అబ్బిరెడ్డిపల్లె గోవిందు,డోన్ నియోజకవర్గ టిడిపి యువ నాయకులు ధర్మవరం గౌతమ్ రెడ్డి,వడ్డే రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

44 మంది ఉపాధ్యాయులు బదిలీ

ప్రజాశక్తి - అవుకు

మండలంలో వివిధ పాఠశాలల్లో పనిచేస్తున్న 44 మంది ఉపాధ్యాయులను ఇతర ప్రాంతాలకు బదిలీ అయినట్లు మండల విద్యాశాఖ అధికారి శ్రీధర్ రావు తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉపాధ్యాయులు సాధారణ బదిలీల్లో భాగంగా మండలంలో పనిచేసే 44 మంది ఉపాధ్యాయులు ఇతర ప్రాంతాలకు బదిలీ కావడంతో వారి స్థానంలో 20 మంది ఉపాధ్యాయులు బదిలీపై ఇక్కడికి రావడం జరిగిందని తెలిపారు. బదిలీపై వచ్చిన 20 మంది ఉపాధ్యాయులు నేడు బాధ్యతలను స్వీకరించారని ఎంఈఓ శ్రీధర్ రావు తెలిపారు.

ప్రతి షాప్‌లో స్టాక్ రిజిస్టర్లు తప్పనిసరి

ప్రజాశక్తి - రుద్రవరం

ప్రతి షాపులో కచ్చితంగా స్టాక్ రిజిస్టర్స్, బిల్ పుస్తకాలు తప్పనిసరిగా అమలు పరచాలని వ్యవసాయ అధికారి శ్రీకృష్ణ సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయంలో ఎరువులు, పురుగు మందులు, విత్తనాల డీలర్స్‌తో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలంచెల్లిన మందులు ఎరువులు, అమ్మారాదని, ఎరువులు అధిక ధరలకు అమ్మినట్లుయితే లైసెన్స్‌లు రద్దు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీనాధికారి రాజు, దుకాణపు యజమానులు పాల్గొన్నారు.

జన భాగీదారీ అవగాహన

ప్రజాశక్తి - చాగలమర్రి

చాగలమర్రి పట్టణంలోని అంగన్‌వాడి కేంద్రాలలో ఆయా కేంద్రాల కార్యకర్తల ఆధ్వర్యంలో జన భాగీదారీ అవగాహన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 0 నుంచి 6 సంవత్సరాల లోపు పిల్లలను అంగన్‌వాడిలో చేర్పించాలని తెలియజేసారు. 6 సంవత్సరాల లోపు పిల్లల భవిష్యత్తుకు గట్టి పునాది వేయడానికి అంగన్‌వాడి కేంద్రాలు ఎంతగానో దోహదపడుతాయన్నారు. అనంతరం వారు నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడి కార్యకర్తలు చంద్రకళ,వహిదా నాగలక్ష్మి,రజని,పద్మావతి,సంజీవమ్మ,పద్మావతమ్మలు మైమున్,ఆరోగ్య కార్యకర్త లు,తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడి కార్యకర్తలు

వికలాంగుల సమావేశానికి బిసి ఇందిర ఆర్థిక సాయం

ప్రజాశక్తి - బనగానపల్లె

వికలాంగులకు ఆర్థిక సాయం చేస్తున్న బీసీ ఇందిర

ఈనెల 18వ తేదీన కోవెలకుంటలో జరిగే వికలాంగుల సమావేశానికి మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి సతీమణి, థాయ్ బాక్సింగ్ రాష్ట్ర చైర్మన్ బీసీ ఇందిరా ఆర్థిక సహాయం చేశారు. సోమవారం పట్టణంలోని మాజి ఎమ్మెల్యె బసి జనార్దన్ రెడ్డి నివాసంలో కోవెలకుంట్ల ఈనెల 18వ తేదీన జరిగే నియోజకవర్గ స్థాయిలో వికలాంగుల సమావేశానికి అయ్యే ఖర్చు కోసం బీసీ ఇందిరా రూ.30 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కోవెలకుంట్ల టైలర్ సంఘం అధ్యక్షులు అహమ్మద్ హుసేని, వికలాంగులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సాయిరాం విద్యాసంస్థల గుర్తింపు రద్దు చేయాలి :ఎస్ఎఫ్ఐ, ఐసా

ప్రజాశక్తి - నందికొట్కూరు

నంది కొట్కూరు పట్టణంలోని శ్రీ సాయిరాం ఇంటర్, డిగ్రీ కళాశాల గుర్తింపు రద్దు చేయాలని కళాశాల ఎదుట ఎస్ఎఫ్ఐ,ఐసా ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు డక్క కుమార్, ఐసా జిల్లా కార్యదర్శి యస్.నాగార్జున మాట్లాడు తూ కనీస మౌలిక వసతులు లేకపోయినా రంగురంగుల కరపత్రాలు వేసి విద్యార్థులను, తల్లిదండ్రులను మోసం చేస్తూ ఇష్ట రాజ్యాంగ తరగతులను నిర్వహిస్తూ ప్రభుత్వ నిబంధనలకు తూట్లు పొడుస్తున్నారని అన్నారు. ఉన్నతాధికారులు శ్రీ సాయిరాం విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని, లేకపోతే యూనివర్సిటీ కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐసా నాయకులు చిన్న,రాజు,సుబ్బయ్య, కృష్ణ ఎస్ఎఫ్ఐ నాయకులు హరి వర్ధన్,చెన్నయ్య,రఘు,షాజిత్ తదితరులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి కృషి

ప్రజాశక్తి - బేతంచెర్ల

మండల పరిధిలోని గోరుమానుకొండ సమీపంలో గల ఏపీ మోడల్ స్కూల్ నందు చదువుతున్న విద్యార్థిని విద్యార్థుల విద్యాభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని బాధ్యతలు చేపట్టిన డాక్టర్ గంగుల నాగరాజు అన్నారు. గతంలో ఈ మోడల్ స్కూల్ నందు ప్రిన్సిపల్‌గా విధులు నిర్వహిస్తున్న షర్మిల ను గత నెల 24వ తేదీన సస్పెండ్ చేసిన విషయం తెలిసినదే. ఆమె స్థానంలో నూతన ప్రిన్సిపల్‌గా డాక్టర్ గంగుల నాగరాజు బాధ్యతలు చేపట్టడంతో, స్థానిక ఉపాధ్యాయులు విద్యార్థులు ఆయన అభినందించారు.

డిపో అభివృద్ధికి ప్రతి ఒక్క కార్మికుడు కృషి చేయాలి

- ఆర్‌టిసి డోన్ డిపో మేనేజర్ ఎం శశిభూషణ్

ప్రజాశక్తి-డోన్

డోన్ ఆర్టీసీ డిపోలో పనిచేస్తున్న ప్రతి ఒక్క కార్మికుడు డిపో అభివృద్ధికి కృషి చేయాలని ఆర్టీసీ డోన్ డిపో మేనేజర్ ఎం. శశిభూషణ్ అన్నారు. సోమవారం డోన్ ఆర్టీసీ డిపో గ్యారేజ్ ఆవరణంలో ఆదర్శ ఉద్యోగుల అభినందన సభ డిపో మే నేజర్ ఎం. శశిభూ షణ్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ విభాగ ములో అధిక ఇందనము ఆదా చేసిన ఆర్.బి.దేవేంద్రుడు, ఎస్.ఎం.బాష, బి.టి.రెడ్డి డ్రైవర్లను లను ప్రశంసించి సత్కరించి నగదు బహుమతి అందజేసినట్లు తెలిపారు. అధిక ఆదాయము తెచ్చిన ఆర్.ఏ.శాంతి, ఎల్.అపర్ణ లక్ష్మి,కె.ప్రమీలమ్మ కండక్టర్లలను ప్రశంసించి సత్కరించి నగదు బహుమతిని అందజేశారు. గ్యారేజ్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మెకానిక్ పి.వెంకటదాసు,పెయింటర్ జి.నాగేంద్ర,కోచ్ బిల్డర్ ఎం.శేఖర్‌లను ప్రశంసించి సత్కరించి నగదు బహుమతిని అందజేశారు. ప్రతి ఒక్కరూ ఆదర్శ ఉద్యోగులను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. చేసే పనిలో సక్రమంగా శ్రద్ధ పెట్టి విధులు నిర్వహిస్తే డిపోకు ఎన్నో ఉపయోగాలుంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంఎఫ్ డీవై.పుల్లయ్య, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఎస్.జే.మోజేష్,సూపర్వైజర్లు, కార్మికులు,యూనియన్ నాయకులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ కండక్టర్ ఆర్‌ఏ.శాంతికి నగదు బహుమతిని అందిస్తున్న డిపో మేనేజర్ ఎం. శశిభూషణ్

వికలాంగుల పెన్షన్ రూ.6 వేలకు పెంచాలి

ప్రజాశక్తి - వెలుగోడు

వికలాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాలని, పెన్షన్ రూ.6 వేలు మంజూరు చేయాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి వెలుగోడు మండల అధ్యక్షులు అబ్దుల్ రవూఫ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం నాడు వారు డిప్యూటీ తహశీల్దారు సత్య శ్రీనివాసులుకు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగుల పెన్షన్ తెలంగాణ రాష్ట్రంలో రూ.3116 నుండి రూ.4016 వరకు పెంచడం జరిగిందని, పెంచిన పెన్షన్ వచ్చే నెల నుండి అమలు చేస్తున్నారని, అదేవిధంగా ఆంధ్రప్రదేశ్‌లో వికలాంగుల పెన్షన్ రూ.6000కు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. అలగే అర్హులైన వికలాంగులు అందరికి ఇంటి స్థలాలు ఇవ్వాలని కోరారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల వికలాంగుల నాయకులు ఇన్తియజ్, నురుల్లమీన్ మాలి, ఆడపాల శివ విష్ణు, లక్షుమయ్య, తదితరులు పాల్గొన్నారు.

వినతి పత్రం ఇస్తున్న వికలాంగులు

అంగన్వాడీలను సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి - బేతంచెర్ల

మూడు సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు విద్యా బుద్ధితో పాటు మంచి ఆటపాటలను, పౌష్టికాహారము అందిస్తున్న అంగన్వాడీ కేంద్రాలను ఆయా గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) మండల కార్యదర్శి ఎం కె నాగలక్ష్మి అన్నారు. సిమెంట్ నగర్ గ్రామంలో అంగన్వాడీ కేంద్రం -2 టీచర్ నాగలక్ష్మి, సహాయకురాలు చంద్రకళ ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రాలు అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని గ్రామ ప్రజలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకురాలు ఎన్.కే నాగలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులకు పాఠశాలలు ప్రారంభం అయిన సందర్భంగా ప్రీస్కూల్ పిల్లలకు సర్టిఫికెట్లు ఇస్తూ ఐదు సంవత్సరాలు దాటి ఆరవ సంవత్సరంలో ప్రవేశించిన వయసు కలిగిన పిల్లలని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని పిల్లల తల్లిదండ్రులకు సూచనలు సలహాలు ఇచ్చారు. అంతేకాకుండా బాలింతలు గర్భిణులకు అంగన్వాడీ కేంద్రాలలో మంచి పౌష్టిక్రమమైన ఆహారం పెట్టుతూ ఆరోగ్య సూత్రాలు సలహాలు ఇవ్వడం జరుగుతుందని అందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని మన కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఆయా చంద్రకళ, జ్యోతి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

సామాజిక తనిఖీల్లో రూ.1.15 లక్షల అవినీతి

ప్రజాశక్తి - చాగలమర్రి

చాగలమర్రి పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో 17వ సామాజిక తనిఖీ బహిరంగ సభ, చర్చను సోమవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఉపాధి జిల్లా అడిషనల్ పీడీ సలీంబాషా, ఏపీడీ సాంబశివుడుల సమక్షంలో ఏర్పాటు చేశారు. 2022-23వ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.7.18కోట్ల పనులపై దాదాపు 10రోజుల పాటు సామాజిక తనిఖీ నిర్వహిం చడం జరిగిందని ఏపీవో నిర్మల తెలిపారు. తనిఖీలకు సంబం ధించిన బహిరంగ సభలో చర్చించడం జరిగిందని వివరించారు. ఈ సందర్భంగా గ్రామాల వారిగా చేపట్టిన సామాజిక తనిఖీ వివరాలను ఎస్సార్పీలు, డీఆర్పీలు బహిరంగ సభలో చదివి వినిపించారు. మండల వ్యాప్తంగా చేపట్టిన సామాజిక తనిఖీల్లో మొత్తం రూ.1.15 లక్షల అవినీతి బయట పడిందని తెలిపారు. ఉపాధి పనుల్లో రూ.54వేలు, పంచాయతీ రాజ్ పరిధిలో రూ.61వేల అవినీతి బయట పడిందని వివరించారు బయట పడిన అవినీతి రికవరీకి అధికారులు ఆదేశించారు. ఎంపీపీ రామిశెట్టి వీరభద్రుడు, ఎంపీడీవో మహబూబ్ దౌలా, పీఆర్ఎఈ కొండారెడ్డి,ఈఓ సుదర్శనరావు,ఏపిఓ నిర్మల పాల్గొన్నారు.

రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో అన్నదానం

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్ నిర్వహించే స్పందన కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి అర్జీలు అందజేయడానికి విచ్చేసే అర్జీదారులకు ఏర్పాటు చేసే ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని జిల్లా అధికారులు మెప్మా పీడీ, మార్క్ ఫెడ్ జిల్లా మేనేజర్ నాగరాజు, జిల్లా లెప్రసి అధికారి డా.బాలాజీ, మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి తదితరులు ముఖ్య అతిథులుగా హాజరై అర్జీదారులకు అన్నదానం కార్యక్ర మాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ డాక్టర్ దస్తగిరి పర్ల, కోశాధికారి నాగేశ్వరరావు,మేనేజింగ్ కమిటీ మెంబర్ ఉస్మాన్ బాష తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు.

వైస్ ఎంపిపికి ఎంపిపి పరామర్శ

ప్రజాశక్తి - చాగలమర్రి

మండల ఉపాధ్యక్షురాలు పిట్టి ఆశీర్వాదమ్మ ఇటీవల అనారోగ్యానికి గురైంది. కర్నూలులో చికిత్స పొంది ఇంటికి వచ్చింది. విషయం తెలుసు కున్న మండలాధ్యక్షుడు రామిశెట్టి వీరభద్రుడు సోమవారం చాగలమర్రి పట్టణంలోని ఆమె ఇంటికి వెళ్లి పరామర్శించారు.ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట వైసిపి నాయకులు శ్రీనివాసులరెడ్డి, తోడేం డ్లపల్లె సర్పంచ్ గోవిందయ్య,సింగిల్ విండో డైరెక్టర్ శ్రీనివాసులు ఉన్నారు.

బేగరీల సమస్యలు పరిష్కరించాలి

తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

ప్రజాశక్తి - వెలుగోడు

స్మశానంలో గుంతలు తీసే బేగరీల సమస్యలు పరిష్కరించాలని వెలుగోడు మండలంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా చేపట్టి, డిప్యూటీ తహశీల్దారు సత్య శ్రీనివాసులుకు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కే రామదాసు, సిఐటియు మండల అధ్యక్షులు నాగమోహన్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తరతరాలుగా అనేక సంవత్సరంలో నుంచి బేగరీలు గ్రామంలో ఏ కులం వ్యక్తి చనిపోయిన స్మశానంలో గుంతలు తీసి పూడ్చిపెట్టి కొంతమందిని కాలుస్తారన్నారు. రాష్ట్ర ప్రభుత్వము బేగరీలకు ఐడీ కార్డులు ఇచ్చి,ఐదువేల రూపాయలు పెన్షన్ మంజూరు చేసి,5 లక్షల రూపాయలు జీవిత బీమా సౌకర్యం కల్పించాలన్నారు. నాలుగవ తరగతి ఉద్యోగులుగా గుర్తించి, గ్రామాల్లో స్మశానంలో పనిచేసే బ్యాగరీలకు చదువుకున్న వ్యక్తులకు రెండు ఉద్యోగాలు ఇవ్వాలన్నారు. ప్రతి గ్రామంలో బేగరీలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మించి, రెండు ఎకరాల పొలం ఇవ్వాలన్నారు. ఈ రాష్ట్రంలో దళితులు బ్రతికున్నంత కాలం కుల వివక్షతను అంటరానితనాన్ని అనుభవిస్తూ కనీసం చనిపోయిన తర్వాత ఆరడుగుల స్మశాన స్థలం లేని గ్రామాలు అనేకం ఉన్నాయన్నారు. కెవిపిఎస్ పోరాట ఫలితంగా స్మశానాల జీవో 1235 ఉన్నప్పటికీ ప్రజా ప్రతినిధులు గాని అధికారులు గానీ దళితులకు స్మశానాల సమస్యలు పరిష్కరించడం లేదన్నారు. ఉదాహరణకు వెలుగోడులో దళితుల స్మశానం కబ్జా అయిందన్నారు. బోయ రేవుల గ్రామంలో గాలేరు వాగు వస్తే దళితులు చనిపోతే స్మశానానికి దారి లేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం దళితుల సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్మశానంలో గుంతలు తీసే బేగరీలు బాలరాజు, చిన్ని కృష్ణ, కేశాలు, శ్రీనివాసులు, సతీష్, కిషోర్, శ్రీరాములు, సామేలు, దేవ సహాయం, చెన్నయ్యతదితరులు పాల్గొన్నారు.

వినతి పత్రం ఇస్తున్న నాయకులు

ఆళ్లగడ్డ విలేకరికి పితృవియోగం

- నివాళ్లు అర్పించిన ఎమ్మెల్యే గంగుల

ప్రజాశక్తి - చాగలమర్రి : ప్రజాశక్తి ఆళ్లగడ్డ సీనియర్ పాత్రికేయుడు ముల్లా నిజాముద్దీన్ తండ్రి ముల్లా అన్వర్ బాష (71) సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు. 2019 కరోనా ప్రారంభం నుంచి ఆయన అనారోగ్యంతో బాధపడు తున్నారు. ఇటీవల తీవ్ర అస్వస్థతకు గురి కావడంతో కర్నూలులోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేర్పించారు. ఆయన ఆరోగ్య పరిస్థితి పూర్తిగా విషమించడంతో శరీరం వైద్యానికి సహకరించలేదు. కర్నూలు నుంచి స్వగ్రామం నంద్యాల జిల్లా చాగలమర్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందారు. ఆయనకు భార్య ముంతాజ్ బేగం, నలుగురు కుమారులు ఇద్దరు కూతుర్లు ఉన్నారు. ఆయన గ్రామపంచాయతీ ఈవోగా పనిచేసి రిటైర్డ్ అయ్యారు. మొదటి కుమారుడు ముల్లా నిజాముద్దీన్ ప్రజాశక్తి విలేకరిగా పనిచేస్తున్నారు. మిగతావారు వివిధ వృత్తుల్లో స్థిరపడ్డారు. ఆయన అంత్యక్రియలు సోమవారం సాయంత్రం బంధుమిత్రుల సమక్షంలో నిర్వహించారు.

అన్వర్ బాషా (ఫైల్)

నివాళ్లు అర్పించిన ఎమ్మెల్యే గంగుల

ఆళ్లగడ్డ ప్రజాశక్తి విలేకరి ముల్ల నిజాముద్దీన్ తండ్రి ముల్లా అన్వర్ బాష మరణ వార్త తెలుసుకున్న ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రనాథ్ రెడ్డి చాగలమర్రి చేరుకొని అన్వర్ బాష మృతదేహంపై పూలమాలవేసి నివాళులర్పించారు. అన్వర్ బాష మృతిపట్ల ప్రజాశక్తి ఎడిషన్ ఇంచార్జ్ పానుగంటి చంద్రయ్య, నంద్యాల డివిజన్ ఇన్చార్జి మల్లికార్జున రావు భౌతికకాయాన్ని సందర్శించి సంతాపం తెలిపారు. అలాగే రాష్ట్ర వైసీపీ మైనార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ బాబూలాల్, ఎంపీపీ వీరభద్రుడు, మండల కన్వీనర్ కుమార్ రెడ్డి, గ్రామపంచాయతీ సిబ్బంది, వైసిపి నాయకులు సంతాపం తెలిపారు.

అన్వర్ బాష మృతదేహంపై పూలమాలవేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే గంగుల, తదితరులు

ప్రజా సమస్యలను పరిష్కరించాలి

స్పందనలో కలెక్టర్‌కు ఐఎఫ్టియు వినతి

కలెక్టర్‌కు వినతి పత్రం ఇస్తున్న నాయకులు

ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్టు

మండలంలోని సున్నిపెంట పరిధిలోని ప్రభుత్వ వైద్యశాలలో ఎక్స్రే ప్లాంటుకు మరమ్మతులకు నోచుకోక.. ఈసీజీ మిషన్ మరమ్మతులు చేయించిన రేడియోగ్రాఫర్ లేక ప్రజలు సమస్యలను ఎదుర్కొంటున్నారని వాటిని వెంటనే పరిష్కరించాలని నంద్యాల జిల్లా కలెక్టర్‌కు, డిఎంహెచ్వో కు స్పందన కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు వై.ఆశీర్వాదము, అరుణ్ కుమార్ వినతి అందజేసిన్నట్లు వారు ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీశైలం దేవస్థానం పరిధిలో తోటమాలీల,కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచాలని, కాంట్రాక్టు ఏజెన్సీ కింద దాదాపు 150 మంది కార్మికులకు ఎనిమిది వేలు మాత్రమే వేతనం చెల్లిస్తున్నారని, పిఎఫ్,ఈపీఎఫ్ సకాలం లో చెల్లించడం లేదని, వారికి పని భద్రత కల్పించడం లేదని కలెక్టర్ దష్టికి తీసుకుపోయామన్నారు. కనీస వేతన చట్టాన్ని అమలు చేసి నెలకు రూ.12,000 వేతనం ఇవ్వాలని అన్నారు. ఈ విషయాన్ని దేవాదాయశాఖ కమిషనర్ దృష్టికి తీసుకొని పోయి సమస్యను పరిష్కరిస్తానని కలెక్టర్ చెప్పారని వివరి ంచారు. అలాగే సుండిపెంటలో కొత్త అంగన్‌వాడి పాఠశా లను నియమించాలని, సున్నిపెంట కాలనీలో డ్రైనేజీ వ్యవ స్థను పునరుద్ధరించాలని కలెక్టర్‌ను కోరడంతో తగిన హా మీని ఇచ్చారన్నారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో నంద్యాల డివిజన్ అధ్యక్షుడు ఎస్. మహమ్మద్,ఉపాధ్యక్షులు మౌలాలి ఉన్నారు .

అంగన్వాడీలకు సరుకులను ప్రభుత్వమే సప్లై చేయాలి

ప్రజాశక్తి - నంద్యాల

అంగన్వాడి సెంటర్లకు బియ్యం, బ్యాళ్లు, నూనెలను ప్రభుత్వమే సప్లై చేయాలని సిఐటియు నాయకులు డిమార్ చేశారు. ఈ మేరకు సోమవారం నాడు సిఐటియు జిల్లా కార్యదర్శి ఏ నాగరాజు, ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎం నిర్మలమ్మ, జిల్లా నాయకురాలు వెంకటలక్ష్మి, గోస్పాడు నిర్మలమ్మ, నాగరాణి, సునీత, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి వీ.బాల వెంకట్‌లు స్పందన కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని అంగన్వాడీ సెంటర్లకు రేషన్ బియ్యం, కంది బ్యాళ్లు, నూనె సక్రమంగా రావడం లేదనీ డీలర్ కూడా వేసుకొని రావడం లేదన్నారు. జిల్లాలో ఈ సమస్య అర్బన్ రూరల్ నందు చాలా ఉందని 1, 2, 3, 4 తేదీల యందు మా సెంటర్స్‌కి వస్తే గర్భవతులకు, బాలింతలకు, పిల్లలకు వండి పెట్టడానికి వీలవుతుంద న్నారు. అంగన్వాడీ టీచర్ గోడౌన్‌కి వచ్చి తీసుకు వెళ్ళమని చెప్పడం సరికాదన్నారు. ప్రీ స్కూలు వదిలి రూ.500తో ఆటో మాట్లాడుకొని వెళ్లాలి అంటే కష్టంగా ఉందన్నారు. అదేవిధంగా రుద్రవరం, సిరివెళ్ల, బేతంచెర్ల, అవుకు, కొలిమిగుండ్ల, ఆర్ఎస్ రంగాపురం, నంద్యాల మున్సిపాలిటీ నందు ఆధార్ సెంటర్స్ సరిగా పెట్టడం లేదని దూరం నుంచి తల్లులను, పిల్లలను మండల హెడ్ క్వార్టర్‌కు తీసుకొని రావడం కష్టంగా ఉందన్నారు. మిల్క్ బయోమెట్రిక్ ఆయాలకు కూడా యాక్టివేషన్ చేయాలని, పెండింగ్లో ఉన్న వేతనాలు కూరగాయల బిల్లులు హౌస్ రెంట్లు కరెంట్ బిల్లులు ఇవ్వాలని, 2017 నుండి టీఏడీఏలు ఇవ్వాలని, ఆధార్ సెంటర్‌లను ఎవరి సచివాలయంలో వారికే ఏర్పాటు చేయాలన్నారు. పుట్టిన తేదీ సర్టిఫికెట్లు సంవత్సరం వరకు పిల్లలకు పేరు పెట్టేంత వరకు తల్లిదండ్రులు బర్త్ సర్టిఫికెట్ తీసుకోవడం లేదు వేరే జిల్లాలో డెలివరీ అయితే సర్టిఫికెట్ తీసుకోవడానికి లేట్ అవుతుందన్నారు. నాడు నేడు పనులు పంచాయతీ ఇంజనీర్స్ గాని నాబార్డ్ వారికి గాని అప్పగిస్తే బాగుంటుందని కోరారు.

కలెక్టర్‌కు వినతి పత్రం సిఐటియు నాయకురాలు

పేద ప్రజల సంక్షేమమే లక్ష్యం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - చాగలమర్రి

పేద ప్రజల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యం అని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి అన్నారు. చాగలమర్రి పట్టణంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఎమ్మెల్యేకు వైసిపి రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి బాబులాల్,మండల కన్వీనర్ కుమార్ రెడ్డి,ఎంపిపి వీరభద్రుడు,కార్యకర్తలు గజమాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాని పదవి,బాధ్యతలు చేపట్టి నాలుగు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా నాయకులు,కార్యకర్తలు కేక్ కట్ చేసి బాణసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే ఇంటింటికి తిరిగి సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ సోహేల్,వైస్ ఎంపిపి రఫి,ఎంపిటీసిలు పత్తి నారాయణ,లక్ష్మిరెడ్డి,ఫయాజ్,చక్రం బీడి షబ్బీర్,మార్కెట్ యార్డు డైరెక్టర్ జాబీర్, షబ్బీర్,ఖాధర్‌బాష,బ్రాందీన్,సింగిల్ విండో అధ్యక్షుడు దస్తగిరి, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ రవి,జిల్లా సేవాదల్ అధ్యక్షుడు గణేష్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. **నంద్యాల రూరల్:** మండలంలోని చాపి రేవుల గ్రామంలో 113వ రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మాజీ మార్కెట్ యార్డ్ పురుషోత్తం రెడ్డి , గ్రామ సర్పంచ్ దేవి ఎంపీటీసీ రత్నమ్మ, బిజ్జల శేఖర్ రెడ్డి, ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి మాట్లాడారు. వైసిపి ప్రభుత్వంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల మండలం ఎంపీపీ శెట్టి ప్రభాకర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ మహేశ్వరరెడ్డి, ఎంపీడీవో సుగుణ శ్రీ, గ్రామ వైసిపి నాయకులు బాలారెడ్డి, మల్లికార్జునరెడ్డి, ఎర్రబోలు శివ రెడ్డి ,మారెళ్ళ రామసుబ్బన్న, వైసీపీ నాయకులు బసవేశ్వర్ రెడ్డి, దాల్మిల్ అమీర్, అధికారులు పాల్గొన్నారు. **డోన్ :** పేద ప్రజలకు వైసీపీ ప్రభుత్వంలో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు అయ్యాయని డోన్ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ అన్నారు.సోమవారం డోన్ పట్టణంలోని ఐదవ సచివాలయం పరిధిలో ఏడవ వార్డు నందు మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా పేదలకు ఏవైనా సమస్యలు ఉంటే వాటిని పరిష్కరించుదుకు కృష చస్తామన్నారు. ప్రజలకు సచివాలయాల సిబ్బంది వాలంటీర్లు ద్వారా ఏమైనా సమస్యలు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. వార్డులలో వచ్చిన సమస్యలను త్వరలో పరిష్కరించేందుకు కషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి,రాష్ట్ర మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, ఎంపీపీ రాజశేఖర్ రెడ్డి,వైస్ చైర్మన్ కొట్రికే హరికిషన్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు వైఎస్ఆర్ రఫీ,నంద్యాల జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పోస్ట్ ప్రసాద్,పట్టణ యూత్ అధ్యక్షుడు రాజ వర్ధన్, కౌన్సిలర్లు,మెప్మా సిఎంఎం సుజాత, సచివాలయ సిబ్బంది,వాలంటీర్ లు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తున్న ఎమ్మెల్యే

లోపాలకు తావు లేకుండా విద్యా కానుక కిట్లు

5వ పేజీ తరువాయి..

ఉపాధ్యాయులు బి. మాధవస్వామి ,యాగంటప్ప, నాగరాజు, కృష్ణారెడ్డి,రాజునాయక్ ,ప్రసాద్ రెడ్డి, హనీఫ్, లక్ష్మణమూర్తి,సుధాకర్, జరీనా బేగం, స్వర్ణలత, వరలక్ష్మి, రేణుకా దేవి, ఓబులమ్మ, వెంకటయ్య సిబ్బంది గౌస్ మొహిద్దీన్, జాకీర్ హుస్సేన్, విద్యార్థులు పాల్గొన్నారు. **ప్యాపిలి:** ప్రతి పేద విద్యార్థి చదవాలన్నదే సిఎం జగన్ ధ్యేయం అని జడ్పిటిసి బోరెడ్డి శ్రీరామరెడ్డి, స్థానిక ఉప సర్పంచ్ భువనేశ్వర్ రెడ్డిలు పేర్కొన్నారు. స్థానిక బాలుర పాఠశాల,బాలికల ఉన్నత పాఠశాలలో విద్యా కానుక కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు పద్మబాయ్, నిర్మలదేవి ,శాంతిప్రియ, కిరణ్, నందీశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. **మహానంది:** మండలంలోని గాజులపల్లె గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జగనన్న విద్యా కానుక కిట్లను సర్పంచ్ చంటి, ఎంపిటిసి నరసింహులు విద్యార్థుల పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చిన ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గడ్డం చంటి, ఎంపీటీసీ చౌటిపల్లి నరసింహులు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమణమ్మ,పాఠశాల చైర్మన్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు. **బేతంచెర్ల :** మండల విద్యాశాఖ అధికారి సోమశేఖర్, బేతంచర్ల మండలం ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి ఆధ్వర్యంలో బేతంచెర్ల పట్టణం శ్రీ శేషారెడ్డి ఉన్నత పాఠశాల నందు డివైఈవో, డోన్ బి సుధాకర్ రెడ్డి చేతుల మీదుగా జగనన్న విద్యా కానుక కిట్లను పంపిణీ చేశారు. డివైఈవో బి సుధాకర్ రెడ్డి, ఎంపీపీ నాగభూషణం రెడ్డి మాట్లాడుతూ సిఎం జగన్ రాష్ట్రాన్ని విద్యావంతుల రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో శేషారెడ్డి హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు టి అబ్రహం, పీసీసీ చైర్మన్ నూర్జహాన్, శ్రీనివాసులు వైసిపి సీనియర్ నాయకులు బాబుల్ రెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. **నందికొట్కూరు:** నందికొట్కూరు పట్టణంలోని స్థానిక కోట జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జగనన్న విద్యా కానుక కిట్లను పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయులు సలీంబాష, పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ మద్దిలేటి మాట్లాడుతూ విద్యా కానుకను విద్యార్థులు అందిపుచ్చుకుని ఎదగాలని కోరారు. **అవుకు:** పట్టణంలోని బాలుర బాలికల ఉన్నత పాఠశాలలో ఎంపీపీ చల్లా రాజశేఖర్ రెడ్డి విద్యార్థులకు జగనన్న విద్యా కానుకలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం జగన్ ప్రభుత్వ పాఠశాలలను నాడు నేడు పథకం ద్వారా ప్రయివేటుకు ధీటుగా మార్చారని అన్నారు. మండల వ్యవసాయ అధికారి శ్రీధర్ రావు, ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్యాపిలి : విద్యార్థులకు విద్యా కానుకలను అందించిన దృశ్యం

ఆత్మకూరు : విద్యార్థులకు విద్యా కానుకలను అందిస్తున్న డాక్టర్ ఆసియా

బనగానపల్లి : విద్యార్థులకు విద్యా కానుకలను అందించిన దృశ్యం

బేతంచెర్ల : మాట్లాడుతున్న ఎంపిపి

యోగ ర్యాలీని జెండాఊపి ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

ప్రజాశక్తి-డోన్

ప్రతిరోజు యోగా చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యంగా ఉండవచ్చని డోన్ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ అన్నారు. సోమవారం డోన్ పట్టణంలోని గీతా యోగాసన సంఘం 40 వార్షికోత్సవ సందర్భంగా జెండా ఊపి ర్యాలీని మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా చేయడం వల్ల మానసికంగా ప్రశాంతంగా ఉండవచ్చు అన్నారు. యోగాతో ఒత్తిడిని జయి ంచవచ్చు అన్నారు. అనునిత్యం సమస్యలతో ఉన్నవారికి యోగ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. అనంతరం పట్టణంలోని పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించి పట్టణ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈనెల 13వ తేదీ నుంచి 18వ తేదీ వరకు నిర్వహించే ఉచిత యోగ శిక్షణకు ప్రతి ఒక్కరు హాజరై సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్‌ను యోగ సభ్యులు ఘనంగా సన్మాని ంచారు. ఈ కార్యక్రమంలో యోగా గురూజీ రామ పుల్లయ్య,అధ్యక్షులు సప్తశైల తిమ్మయ్య,సెక్రటరీ శేషఫణి, సీనియర్ న్యాయవాది నాగభూషణం రెడ్డి,సంగాల సాయిబాబా,మాకం బాలు,సముద్రాల బాబు, న్యాయవాది శ్రీరాములు,గోవిందు,మల్లయ్య, రంగస్వామి,యశ్వంత్,మీసేవ శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

కుష్టి వ్యాధిపై పోస్టర్లు, కరపత్రాలు విడుదల

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

జిల్లా కలెక్టరేట్లోని స్పందన కార్యక్రమంలో జాతీయ కుష్ఠ వ్యాధి నిర్మూలన కార్యక్రమముపై జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలాని సామున్, జాయింట్ కలెక్టర్ టి. నిశాంతి, జిల్లా లెప్రసి, ఎయిడ్స్, టిబి అధికారి డాక్టర్ బాలాజీల చేతుల మీదగా పోస్టర్లు, కరపత్రాలను విడుదల చేశారు. ఈ నెల 26వ తేదీ నుండి జులై 16వ తేదీ వరకు జరుగు కుష్ఠ వ్యాధి గుర్తింపు కార్యక్రమాని విజవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశి ంచారు. కుష్ఠ వ్యాధి గుర్తింపు కార్యక్రమానికి సంబంధించిన డిస్ట్రిక్ట్ కో ఆర్డినేషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో అధికారులు, కుష్ఠ విభాగం సిబ్బంది టి. విజయ కుమార్, వై.గంగాధర్, టి. చంద్రశేఖర్ రెడ్డి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీశైలంలో ఉచిత హోమాలు

ప్రజాశక్తి - శ్రీశైలం

తెల్ల రేషన్ కార్డు కలిగిన 250 మందికి శ్రీశైలంలో ఉచిత హోమాలు సోమవారం నిర్వహించారు. శ్రీ శైల క్షేత్రంలోని దేవస్థానం ధర్మ ప్రచారంలో భాగంగా నిర్వహిస్తున్న ఉచిత సామూహిక సేవలలో భాగంగా సేవలలో భాగంగా హోమం నిర్వహించిన్నట్లు దేవస్థానం అధికారులు తెలిపారు. అనంతరం భక్తులకు ప్రత్యేక క్యూ లైన్ ద్వారా స్వామివారి దర్శనానంతరం అమ్మవారి దర్శనం కల్పించారు.

అక్రమ మట్టి తరలింపుపై తనిఖీ

ప్రజాశక్తి - పాములపాడు

మండలంలోని జూటూరు గ్రామ పొలిమేరలోని కెసి కెనాల్ 111 కిలోమీటర్ వద్ద కేసీ కెనాల్ కట్ట మట్టిని అక్రమంగా తరలించిన ప్రదేశాన్ని కేసికినాల్ డిఇ రఘురామిరెడ్డి, ఏఈలు నరేష్, శ్రీనివాస్ నాయక్‌లు సోమవారం పరిశీలించారు. ఈ మేరకు వారు మట్టి తవ్విన ప్రదేశాన్ని పరిశీలించి కొలతలు కొలిచారు. రెండు మీటర్ల వెడల్పు 2.5 మీటర్ల లోతు 100 మీటర్ల పొడవులో 500 క్యూబిక్ మీటర్ల మట్టిని జూటూరు గ్రామానికి చెందిన రామకృష్ణారెడ్డి మట్టిని తరలించినట్లు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని ఏఈ శ్రీనివాస్ నాయక్ తెలిపారు.

వాల్మీకి సాధికార సమితిని విజయవంతం చేయండి

ప్రజాశక్తి - పాణ్యం

స్థానిక టిడిపి కార్యాలయంలో నిర్వహించనున్న వాల్మీకి,బోయ సాధికార సమావేశంను విజయవంతం చేయాలని నిర్వాహకులు శేఖర్ నాయుడు, గుజ్జుల యల్ల సుబ్బయ్య, లాయర్ బాబు సోమవారం తెలిపారు. సమావేశంలో వాల్మీకీలకు కావలసిన వాటిపై చర్చ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి నంద్యాల టిడిపి జిల్లా అధ్యక్షుడు గౌరు వెంకటరెడ్డి, టిడిపి నియోజకవర్గ ఇంఛార్జి గౌరు చరిత రెడ్డిలు పాల్గొంటున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

మాజీ సర్పంచి అంబటి అంకిరెడ్డి మృతి

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

మండలంలోని చింతలాయపల్లి మజారా మదనంతపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచి, వైసిపి నాయకులు అంబటి అంకిరెడ్డి(57) సోమవారం మృతి చెందారు. అనారోగ్యంతో కర్నూల్‌లో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు.

తప్పిన పెను ప్రమాదం

ప్రజాశక్తి - పాణ్యం

మండలంలోని నేరవాడ మెట్ట మీద ఆర్‌జియం కళాశాల ఎదురుగా ఎరువుల లోడ్‌తో వెళుతున్న ఏపీ 21 డబ్లు 0179 నంబర్ గల లారీ టైర్ పంక్చర్ కావడంతో హైవే నుండి జారీ సర్వీస్ రోడ్‌పై పడింది. అందులో వున్న డ్రైవర్, క్లీనర్‌కు గాయాలు అయ్యాయి. ఆ సమయం లో కళాశాల విద్యార్థులు ఎవ్వరు లేకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకు న్నారు. హైవే పెట్రోలింగ్ సిబ్బంది వచ్చి క్రేన్ సహాయంతో లారీని పక్కకు జరిపి రాకపోకలకు ఆటంకం కలుగుకుండ చూశారు.

శాంతిచేతంగా సమస్యను పరిష్కరించుకోవాలి : సిఐ

ప్రజాశక్తి - కొత్తపల్లి

గ్రామాల్లో సమస్యలు వస్తే గ్రామస్తులు అందరూ కలిసి ఘర్షణలు లేకుండా సమస్యను పరిష్కరించుకోవాలని ఆత్మకూరు సిఐ సుబ్రహ్మణ్యం తెలిపారు. సోమవారం మండలంలోని శివపురం గ్రామంలో కొలనుభారతి ఆర్చి నిర్మాణ సమస్య స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో అన్నదమ్ముల వలె కలిసిమెలిసి ఉన్న ప్రజల మధ్య సమస్యలు రాకుండా చూసుకోవాలన్నారు. వీరి వెంట ఎస్సై హుస్సేన్ బాష ఉన్నారు.

సమస్యల వలయంలో పాఠశాలలు : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి - నంద్యాల

నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సమస్యలు స్వాగతం పలుకుతున్నాయని ఎస్ఎఫ్ఐ నంద్యాల జిల్లా సహాయ కార్యదర్శి మధు కిరణ్ అన్నారు. సోమవారం నాడు నంద్యాల పట్టణంలో ప్రారంభమైన ప్రభుత్వ పాఠశాలలను ఎస్ఎఫ్ఐ నంద్యాల పట్టణ కమిటీ పరిశీలించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత విద్యా సంవత్సరంలో ప్రారంభించిన నాడు నేడు రెండో విడత పనులు ఈ విద్యా సంవత్సరానికి కూడా పూర్తి కాకపోవడంతో విద్యార్థులు నిరుత్సాహంతో పాఠశాలలకు వచ్చారని అన్నారు. అధికారులు స్పందించి నాడు నేడు పనులను త్వరగా పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు మహేష్,మధు, వినీత్, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాల సాధనకు కృషి : హెచ్ఎం

ప్రజాశక్తి - రుద్రవరం

ఉత్తమ ఫలితాలు సాధనకు కృషి చేస్తామని రుద్రవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. మోహన్ రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక ఉన్నత పాఠశాలలో ఆయన మాట్లాడుతూ ఇక్కడ ప్రధాన ఉపాధ్యాయులుగా పనిచేయున్న శ్రీనివాస్ రెడ్డి బదిలీపై వీరారెడ్డి పల్లె వెళ్లారన్నారు. ఆయన స్థానంలో అయ్యలూరు ఉన్నత పాఠశాలలో పనిచేయుచున్న తనను బదిలీపై రుద్రవరం ఉన్నత పాఠశాలకు హెచ్‌ఎంగా నియమించారని అన్నారు. ఇక్కడ పనిచేయుచున్న పదిమంది ఉపాధ్యాయులు బదిలీపై వెళ్ళారని అన్నారు. ఈ పాఠశాలకు 11 మంది ఉపాధ్యాయులు బదిలీపై వచ్చారన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించాలని విద్యాభివృద్ధికి కృషి చేయాలన్నారు.